
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
శనివారం 29 జూన్ 2024 www.navatelangana.com

ఏరియా ఆసుపత్రిలో హెర్నియా కొవ్వు తొలగింపు

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో శుక్రవారం మరో అరుదైన ఆపరేషన్ జరిగింది. సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా దోమకొండకు చెందిన అందె అనసూయ (65) ఇన్సిషియల్ హెర్నియాతో బాధపడుతుండగా, శుక్రవారం శస్త్ర చికిత్స చేసి 4 కిలోల హెర్నియా కొవ్వును విజయవంతంగా తొలగించడం జరిగిందన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రికి రావాలని, మెరుగైన వైద్యం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

వరి నారును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ - తూప్రాన్



తూప్రాన్ మండలంలోని అల్లాపూర్, యావపూర్ గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ జీలుగ,పత్తి, వరి నారు మడ్లను శుక్రవారం పరిశీలించారు. వరి నారుమడులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు. పంటల్లో అధిక దిగుబడికొరకు పచ్చిరొట్ట ఎరువులను సాగుచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగమ్మలు, ఏఈవోలు సింధు, సంతోష్ , రైతులు పాల్గొన్నారు.

లైంగికదాడికి యత్నం కేసులో నిందితునికి మూడేండ్ల జైలు

- రూ.2 వేల జరిమాన.

నవతెలంగాణ-సంగారెడ్డి

మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితునికిమూడేండ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ శుక్రవారం గౌరవ 1వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు సంగారెడ్డి, స్పెషల్ పోక్సో మేజిస్ట్రేట్ జయంతి తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించడంలో విఫల మైతే రెండు నెలల సాధారణ జైలు శిక్ష విధించడం జరుగుతుంద న్నారు. కేసు వివరాలకు వెళ్తే..

కంది మండలానికి చెందిన మురళి అనే వ్యక్తి ఏడేండ్ల కిందట రాత్రి 8 గంటల సమయంలో కిరాణా దుకాణానికి వెళ్లి వస్తున్న ఓ మైనర్‌ను అడ్డగించి.. మాయ మాటలు చెప్పి పాడుబడిన బంగ్లాకు తీసుకెళ్లాడు. ఆ మైనరర్ గట్టిగా అరవడంతో నిందితుడి అక్కడినుంచి పారిపోయాడు. ఈ మేరకు మైనర్ తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్‌హెచ్‌ఓ శివలింగం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడికి తాజాగా కోర్టు శిక్షను విధించింది. కాగా నిందితునికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులైన అప్పటి ఎస్‌హెచ్‌ఓ/ ఇన్వెస్టిగేషన్ అధికారి శివలింగం, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ వినయ్ కుమార్ సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్, స్పెషల్ పీపీ కృష్ణ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ జైహింద్ లాల్, వెంకటేశ్వర్లు, కోర్ట్ లైజనింగ్ అధికారి కె. సత్యనారాయణ ఎస్ఐలను ఎస్పీ అభినందించారు.

విధులలో ఫీల్డ్ అసిస్టెంట్ నిర్లక్ష్యం, సస్పెండ్ చేసిన అధికారులు

నవతెలంగాణ-బెజ్జంకి

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ పల్లే శారధ విధులను ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఆమె భర్త యేసురెడ్డి విధులు నిర్వర్తిస్తున్నారని గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి విచారణ చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే నివేదిక మేరకు జిల్లా డీఆర్డీఓ జయదేవ్ ఆర్య ఫీల్డ్ అసిస్టెంట్ శారధను సస్పెండ్ చేస్తున్నట్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్‌ను కలిసిన వ్యవసాయ అధికారుల సంఘం



నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం ప్రజా పాలన కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వ్యవసాయ అధికారుల సమస్యల్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్ చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయ అధికారుల బదిలీలు, పదోన్నతులు, మోబిలిటీ అలవెన్స్‌లు, 317 జీవో వంటి సమస్యల గురించి చిన్నారెడ్డికి వివరించారు. వ్యవసాయ అధికారుల సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారుల సంఘం చైర్మన్ కృపాకర్‌రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి కృపాకర్‌రెడ్డి, ట్రెజరర్ రవిందర్, వ్యవసాయ అధికారులు శ్రీనివాస గౌడ్, శశిధర్‌రెడ్డి, వికాస్‌పాటిల్, కరుణాకర్, హరిప్రసాద్, మాలిక పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన కొమ్మురి

నవతెలంగాణ కొమురవెల్లి



ఐనాపూర్ గ్రామానికి చెందిన శ్రీరాముల యాదగిరి కుమారుడు విజేందర్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం శుక్రవారం 80 వేల ఎల్ఓసీనీ జనగామ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బాధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లం బాలయ్య, యూత్ అధ్యక్షుడు కర్రొల్ల రాజు, శ్రీరాముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు నిధుల కొరత

ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన పాలన



- ఎక్కడికక్కడ పేరుకు పోతున్న చెత్తాచెదారం
- పారిశుద్ధ్య పనులు చేస్తున్నా పంచాయతీ కార్మికులకు అందని వేతనాలు
- గ్రామ పంచాయతీ నిధులు మంజూరు చేయాలి
- ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రత్యేక అధికారులు

నవ తెలంగాణ-మిరుదొడ్డి

గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడంతో ప్రత్యేక అధికారులు పాలనలో గ్రామాల్లోని పారిశుద్ధ పనులు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. గతంలో సర్పంచి ఉన్న సమయంలో ప్రభుత్వం నిధులు ప్రతినెలా స్టేట్ ఫైనాన్స్ నిధులను ప్రతినెల మంజూరు చేసేది అదే విధంగా ప్రభుత్వం మారిన తర్వాత నిధులు మంజూరు చేయకపోవడంతో ప్రత్యేక అధికారులు నిధులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీలు నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి జరగక ఎక్కడ చెత్త అక్కడ పేరుకు పోతూనే ఉంది. గ్రామపంచాయతీలో నిధులు పూర్తిగా సర్పంచులు లూటీ చేయడంతో ప్రత్యేక పాలన వచ్చిన తర్వాత అధికారులకు ఏం చేయాలో తోచని స్థితి నెలకొన్నది. దాంతోపాటు తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామ పంచాయతీలకు నిధులు రాకపోవడంతో ప్రత్యేక అధికారులు కొట్టుమిట్టాడుతున్నారు. అభివృద్ధి చెందాలంటే గ్రామాల్లో ఎలాంటి నిధులు లేక ప్రత్యేక అధికారులు జేబుల నుంచి డబ్బులు ఖర్చు చేస్తూ పనులు చేపడుతున్నారు. ఇలా మూడు నాలుగు నెలల నుంచి చేస్తూ ఉన్నా నేటికీ గ్రామపంచాయతీలకు నిధులు రాకపోవడంతో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు డబ్బులు లేక అభివృద్ధి చేయక గ్రామాల్లో చెత్త, మొరిలలలో చెత్త నిండి ఎక్కడి పనులు అక్కడే పేరుకుపోతున్నాయి. ముఖ్యంగా మేజర్ గ్రామపంచాయతీలో పనులు చేస్తున్న వారికి కనీసం నాలుగు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో పంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని పంచాయతీ కార్యదర్శులకు వేతనాలు అందించాలని కార్మికుల కోరుతున్నారు. దాంతోపాటు పంచాయతీ అభివృద్ధికి అధికారులు నిధులు కేటాయిస్తే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికే కొంతమంది పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ నిధులు ఇస్తేనే అభివృద్ధి చేస్తామని ఉన్నత అధికారులకు తెలపడం జరిగింది. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని గ్రామపంచాయతీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

గోపాల స్వామి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి



గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల వేతనాలు అందించాలి రికార్డు డొక్కాడని గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ పంచాయతీ కార్యదర్శులకు వేతనాలు ఇవ్వకపోవడం సరికాదు. అధికారులు స్పందించి వెంటనే పంచాయతీ కార్మికులకు వేతనాలు సకాలంలో అందించాలి. వారికి కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలం అవుతుంది.

బొగ్గు గనుల వేలంపాట ఆపాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్.

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్



కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపి సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బొగ్గు గనుల వేలం పాటలకు నిరసనగా శుక్రవారం కొత్త బస్టాండ్ చౌరస్తా దగ్గర కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదని సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంపాటలో పోటీపడాలనే స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వేలంపాట ద్వారా ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పించడం సరైంది కాదన్నారు. మన రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. బొగ్గు గనులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణికి మిగిలేదేముంటుందన్నారు. క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. నగదీకరణ పేరుతో దేశంలో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిందని, అందులో భాగంగానే కోట్ల విలువైన గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు. గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా 200 బొగ్గు బావులను ప్రవేటు సంస్థలకు కట్టబెట్టారని, ప్రభుత్వ రంగంలో గనులు లేకపోతే యువతకు ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి 40 వేల మంది పర్మినెంట్ కార్మికులకు మరో 26,000 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదన్నారు. రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక రూపాలలో ఆదాయాన్ని తీసుకొస్తున్న సింగరేణిని ప్రైవేటీకరణ చేసి కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రభుత్వ ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేగంగా జరిగితే విద్యుత్తు ధర విపరీతంగా పెరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చే విధంగా అఖిలపక్షం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజానీకాన్ని సమీకరించి బలమైన ప్రజా పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, దాసరి ప్రశాంత్, జాలీగపు శిరీష, కొండం సంజీవ్, వంగ రవీందర్ రెడ్డి, ఆముదాల రంజిత్ రెడ్డి, తాడూరి భరత్, అభి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

దేశానికి గొప్ప పేరు తెచ్చిన వ్యక్తి పీవీ

- హుస్నాబాద్‌లో ఘనంగా పీవీ జయంతి వేడుకలు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరు తెచ్చిన వ్యక్తి పీవీ నరసింహారావు అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ప్రధాని, భారత రత్నా పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ, హుస్నాబాద్ నియోజకవర్గ బిడ్డ పీవీ నరసింహారావు వంగర గ్రామంలో జన్మించి దేశానికి గొప్ప నేతగా ఎదిగారన్నారు. దేశ ప్రధానిగా భూ సంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు తేవడం వల్ల ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. పీవి చూపిన మార్గదర్శకంలో మేమంతా నడవాలని కోరుకుంటున్నానన్నారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాల తెచ్చి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెచ్చిన వ్యక్తి పీవీ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని విద్యకు ప్రాధాన్యత తెచ్చిన వ్యక్తి పీవీ అన్నారు. అయన దేశ ప్రధానిగా చేసిన సేవలను ఎప్పుడు మర్చిపోకుండా గుర్తు చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు ,సామాజిక సేవకురాలు కర్ర కంటి మంజులరెడ్డి , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంకచందు, బురుగు వెంకటస్వామి, వెన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ మెయిల్ ఐడీ పంపి రూ.5.5 లక్షలు స్వాహా..

- కంపెనీ పేరుతో వాట్సప్‌లో లింకు పంపిన కేటుగాళ్లు
- నమ్మి డబ్బులు పంపిన బాధితుడు

నవతెలంగాణ-రాయికోడ్



రెగ్యులర్‌గా ఓ కంపెనీ మెయిల్ ఐడీ ద్వారా కర్మాగారానికి సంబంధించిన పరికరాలు కొనుగో లు చేసే ఓ వ్యక్తికి.. ఆ కంపెనీ మెయిల్ ఐడీ లాగా నకిలీ మెయిల్ పంపి.. రూ.5.52లక్షలను కేటుగాళ్లు కొట్టేశారు. డబ్బులు పంపిన తర్వాత కంపెనీకి ఫోన్ చేయగా.. డబ్బులు రాలేదని చెప్పడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని మాటూరు గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మాటూరు గ్రామ శివారులోని చక్కర పరిశ్రమ యజమాని మహేష్.. కర్మాగారానికి సంబం ధించిన పరిక రాల కోసం kumz imax company మెయిల్ ఐడీతో అప్పుడప్పుడు లావాదేవీలు సాగిస్తా డు. అయితే మోటార్ కోసం శుక్రవా రం రోజున సదరు మెయిల్ ఐడీకి ఆర్డర్ పెట్టాడు. అయితే సైబర్ నేరగాళ్లు కంపెనీ మెయిల్ ఐడీ లాగా ఒక లెటర్ మార్పు చేసి మహేష్‌కు కొటేషన్ పంపించారు. అది కంపెనీ నుంచి వచ్చిందేమో అనుకుని.. రూ.5.52 లక్షలను వాళ్లు చూయించి ఖాతాకు ట్రాన్స్‌ఫర్ చేశాడు. కంపెనీకి ఫోన్ చేయగా డబ్బు లు రాలేదని చెప్పడంతో అసలు విషయం బయటపడింది. సైబర్ నేరగాళ్లు డబ్బులు దోచుకున్నారని గ్రహించిన ఆయ న.. వెంటనే 1930కి ఫోన్ చేయడంతో పాటు పోలీస్ స్టేష న్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు పార్ట్ టైం జాబ్ ఇప్పిస్తామని ఓటీపీ అడిగినా, బ్యాంక్ డీటెయిల్స్ అడిగినా చెప్పొద్దని ఎస్ఐ సూచించారు.

పదవీకాలం అయిపోయినా ప్రజల మధ్యనే ఉండాలి

- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి.

నవ తెలంగాణ-నర్సాపూర్



పదవి కాలం అయిపోయినప్పటికీ ప్రజల మధ్యనే ఉండి సేవలు అందించాలని ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల పరిషత్ చివరి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే కాకుండా ప్రతి ఒక్క పథకం పేద ప్రజలకు అందేలా ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలానికి మంచి గుర్తింపు తెచ్చారన్నారు. ఎంతో ఓర్పు, నేర్పుతో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ 10 సంవత్సరాల పాటు మండలానికి సేవలందిస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో శివ్వంపేట మండలాన్ని అగ్రగామిగా నిలబెట్టి ఉత్తమ ఎంపీపీ, ఉత్తమ మండలం అవార్డు అందుకోవడం అభినందనీయమని అన్నారు. ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిందని భావించకుండా ప్రజల మధ్యనే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఎంపీడీఓ నాగేశ్వర్‌తో కలిసి ఎంపీటీసీలను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, డీఈఈలు కిషన్, ప్రవీణ్, రాధికా లక్ష్మీ, వైద్యధికారి డాక్టర్ సాయి సౌమ్య, ఎంఈఓ బుచ్చనాయక్, మండల వ్యవసాయ అధికారి లావణ్య, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గంజాయి డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలిస్తాం

చేర్యాల సీఐ శ్రీను



నవతెలంగాణ-కొమురవెల్లి

గంజాయి డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలను సమూలంగా నిర్మూలిస్తామని చేర్యాల సిఐ శ్రీను అన్నారు. శుక్రవారం పోలీస్ జాగిలాల తో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల సిఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని తెలిపారు. నార్కోటెక్ డాగ్స్ ద్వారా గ్రామాలలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని మరికొన్ని బ్లాక్ స్పాట్స్ లలో త్వరలో తనిఖీలు చేస్తామని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు సమూలంగా నిర్మూలించే విధంగా ప్రణాళికలు రూపొందించామన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మే వారిపై కొనే వారిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠినంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు కలిగివున్న, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన ఎలాంటి సమాచారమైన డయల్ 100 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్ఐ దామోదర్, కొమురవెల్లి ఎఎస్ఐ రామ్మూర్తి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఏవీఆర్ పరిశ్రమ కాలుష్యాన్ని నియంత్రించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఏ రైన్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏవీఆర్) పరిశ్రమ కాలుష్యాన్ని నియంత్రించాలని.. విషవాయువుల నుంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డీవైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పీసీబీ కాలుష్య నియంత్రణ అధికారి గీత సఫారీకి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం అనిల్ మాట్లాడుతూ.. సదాశిపేట మండలం యావపూర్ విలేజ్‌లో ఉన్న ఏ రైన్ లైఫ్ పరిశ్రమ.. రాత్రి, ఉదయం పూట కాలుష్యాన్ని విపరీతంగా వదు లుతూ ప్రజల ఆరోగ్యాలను నాశనం చేస్తున్నదన్నారు. ఈ విషవాయువుల కారణంగా అనేకమంది ప్రజలు తీవ్ర అస్వస్థకు గురై హాస్పిటల్ బారిన పడుతున్నారన్నారు. వేలాది రూపాలను ఖర్చు పెట్టుకుని వైద్యం చేసుకుం టున్నారన్నారు. పరిశ్రమ యజమాన్యం నిర్లక్ష్యం మూలంగా అనేకమంది లంగ్స్, చర్మ, శ్వాసకోస వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. స్వచ్ఛమైన గాలి అందడం లేదని.. భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయన్నారు. కలుషిత నీటిని తాగడం ద్వారా జంతువులు అంతరించిపోయే ప్రమాదం ఉన్నదన్నారు. కాబట్టి ఈ పరిశ్రమపై జిల్లా కాలుష్య నియ ంత్రణ అధికారులు విచారణ జరపాలన్నారు. లేని యెడల డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశ్రమ ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు శివకుమార్, సాయి, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-జోగిపేట



మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌ను మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్‌లు డి.బి.నాగభూషణం, రజనీ కాంత్, నాయకులు చాపల వెంకటేశంలు కలిశారు. శుక్రవారం ఆయన నివాసంలో కలిసి మాట్లాడారు. పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు వచ్చిన వాటిని తీర్చడానికి మనవంతు ప్రయత్నం చేయాలని తెలియచేశారు. మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో పార్టీ రాబోవు రోజులో బలోపేతం అవుతుందన్నారు. పార్టీ నాయకులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సంగారెడ్డి

శనివారం | 29 జూన్ 2024 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యేకు తిరుపతి ప్రసాదం అందించిన రామ్‌సింగ్

నవతెలంగాణ-కల్హేర్



ఇటీవల తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బీఆర్ఎస్ కల్హేర్ మండలాధ్యక్షులు రమావత్ రామ్‌సింగ్.. శుక్రవారం ఇంటికి తిరిగివచ్చి మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, అల్లికానిపల్లి నారాయణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేటలోని స్థానిక నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరానికిగాను అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ తెలిపారు. కళాశాలలో ఆంగ్లం-1, తెలుగు-1, చరిత్ర-1, పొలిటికల్ సైన్స్-1, కంప్యూటర్‌సైన్స్-1 విభాగాల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. ఆయా స్థానాల్లో అతిథి ఆధ్యాప కులను నియమించడం జరుగుతుందనిన్నారు. కాగా అతిథి అధ్యాపకులు సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 50శాతం(ఎస్సీ/ఎస్టీ), 55శాతం(బీసీ) శాతం మార్కులను కలిగి ఉండాలన్నారు. నెట్/సెట్/పీహెచ్‌డీ లాంటి అదనపు విద్యా అర్హతలు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత కలిగి న వ్యక్తులు జులై 1వ తారీఖున సాయంత్రం 5:00 గంటల వరకు కళాశాలలో ధృవ పత్రాలు అందజేయాలన్నారు. అర్హత కలిగినవారికి వచ్చేనెల3న ఉదయం 10 గంటల నుంచి సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.



సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గంగ్వార్ చౌరస్తా బీదర్-జహీరాబాద్ రోడ్డులో రూరల్ సీఐ సహిమెద్దిన్ ఆధ్వర్యంలో హద్నూర్, ఝరాసంఘం, రాయికోడ్ ఎస్ఐలు శుక్రవారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 6 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసినట్టు చెప్పారు. మండలంలో ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలో ఎస్సైలు రాము నాయుడు , రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పోలీసులు ఇక్బాల్, సుధాకర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జులై 2న జిన్నారం మండల సభ

నవతెలంగాణ-జిన్నారం

మండల సర్వసభ్య సమావేశం జూలై రెండున మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అరుణా రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమగ్రమైన సమాచారంతో అధికారులు సభకు హాజరు కావాలని సూచించారు.



శ్రీ గాయత్రి స్కూల్ యజమాన్యంపై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

బైపాస్ రోడ్డులో ఉన్న శ్రీ గాయత్రి స్కూల్ విద్యను వ్యాపారంగా మార్చిందని.. వెంటనే ఆ స్కూల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్కూల్ ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చిన విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని నిత్యం పత్రికల ద్వారా ప్రభు త్వాలు హెచ్చరించినప్పటికీ.. స్కూల్ యజమాన్యం మాత్రం ఇష్టాను సారంగా లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నాయన్నారు. తమ పాఠశాలకు చెందిన పుస్తకాలు, షూస్, డ్రెస్సులు, టై, బెల్టులనే కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నాయన్నారు. ఒకపక్క వేల కొద్ది ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ.. ఒకే బిల్డింగులోప్రభుత్వనిబంధనలకు వ్యతిరేకంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో స్కూలు, అదే బిల్డింగ్‌లో పైన ఫిఫ్త్ టు టెన్త్ వరకు హాస్టల్స్‌ను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్ చేస్తున్న గాయత్రి స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాల సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ డివిజన్ నాయకులు బన్నీ, సిద్ధు, నవీన్, అర్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.



బీర్ సీసాల గోదాం కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మల్లెపల్లి, మాందాపూర్ గ్రామాల్లో బీర్ కంపెనీ సీసాల గోదాములను 6 చోట్ల నిర్వహిస్తూ సుమారు 400 మంది కార్మికులతో కాంట్రాక్టర్ వెట్టిచాకిరి చేయిస్తు న్నాడని.. అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు డిమాం డ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అంద జేశారు. అనంతరం నర్సిములు మాట్లాడుతూ.. బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, అస్సాం రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయి స్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా వారికి కనీస సౌకర్యాలైన ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, ఓటి డబల్, గ్లౌజులు, షూస్, క్యాంటీన్ సౌకర్యాలు కూడా కల్పించట్లేదన్నారు. వెంటనే సదరు యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మగవారికి రోజు వేతనం రూ.500 ఆడవారికి రూ.450 ఇస్తూ సీసాలు తగిలి గాయాలైనా.. ఎలాంటి హాస్పిటల్ ఖర్చులు ఇవ్వ కుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎస్ఐ సౌకర్యం వెంటనే కల్పించాలన్నారు. పిఎఫ్‌ను కూడా జమ చేయాలన్నారు. లేనియెడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మండల కార్యదర్శి కే. రాజయ్య పాల్గొన్నారు.

హామీల అమల్లో జాప్యం తగదు

నవతెలంగాణ-న్యాల్‌కల్



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్ అమలు చేయడంలో జాప్యం చేయడం పట్ల బీఆర్ఎస్వీ న్యాల్‌కల్ మాజీ మండలాధ్యక్షుడు జెట్టిగొండ మారుతి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలులో జాప్యం చేయొద్దన్నారు. వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పెంచిన పింఛన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తున్నదని.. దీనిపై లబ్దిదారులకు ఆందోళనలకు సిద్ధం అవుతున్నారన్నారు.

పెండింగ్ పనులు వారంలోపు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతులు, పెండింగ్ పనులను వారంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలోఅధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారంలోపు పెండింగ్ పనులు పూర్తి చేయాలని, పాఠశాల పండ్లలో నాణ్యత ప్రమా ణాలు పాటించాలని, నూతన అంగన్వాడీల నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయన్నారు. పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ.. ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డీఈ, ఏఈలను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరి తగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చ రించారు. బడి మానేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాద కరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతి పదికన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఈవో వెంకటేశ్వర్లు, పీడీ డీఆర్డీఓ జ్యోతి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హృదయ ఆధారిత విద్య బోధనను అలవర్చాలి

జిల్లాలోని విద్యార్థులకు హృదయ ఆధారిత విద్యాబోధన, నైపుణ్యాలు విలువలపై ప్రాజెక్ట్ నిపుణ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కేజీబీవీ జిల్లా కోఆర్డినేటర్‌లు, సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లోని కేజీబీవీ విద్యార్థులకు హృదయ ఆధారిత విద్యాబోధన, నైపుణ్యాలు విలువలపై ప్రాజెక్ట్ నిపుణ వంటి కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహించాలని విద్యాధికా రులను ఆదేశం చారు. హృదయ ఆధారిత విద్యాబోధన, నైపుణ్యాల కార్యక్ర మాల ద్వారా ప్రకాశవంతమైన మనసులో విద్యార్థులు కళ్ళు మూసుకుని (బ్లైండ్ ఫోల్డ్)తో రంగులు గుర్తించడం,జ్ఞాన సంబంధమైన, అభిజ్ఞ నైపుణ్యాలు వంటివి అలవర్చుకుంటే భవిషత్‌లో విద్యార్థులు, ఉన్నత శిఖరాలు అధిరో హించవచ్చన్నారు. జిల్లాలోని 17 కేజీబీవీ టీచర్లు, విద్యార్థులు ఈ ట్రైనింగ్‌కు ఏర్పాటు చేయాలని, శిక్షణ పొందిన విద్యార్థులు మిగతా పాఠశాలల్లోని విద్యార్థులకు శిక్షణ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి యం. వెంకటేశం, కేజీబీవీ అధికారి సుప్రియ, ఆర్‌పి వెంక టేశం, ఆర్‌వోలు, ప్రోగ్రాం ట్రైనర్లు, కన్నా, శాంతివనం, అధికారులు పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్షిప్స్, రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్లను, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సుకుమారికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తురెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.6వేల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్స్, ఫీజు రియంబ ర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. కళాశాలలో ఉన్న సమస్యలు పరి ష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. కనీసం ఈ ప్రభుత్వమైనా విద్యార్థులకు జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, ప్రవీణ్, ఇసాక్ విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహార విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సరైన పోషకాహార విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని కిశోర బాలికలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సూచించారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం అధ్వర్యంలో, భేటీ బచావో-భేటీ పడావోలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చేత ఎల మీదుగా గర్ల్ చైల్డ్ న్యూట్రిషన్ కిట్లను కిషోర బాలికలకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆడపిల్లల మనుగడ, రక్షణ, సాధికారత సాధించాలంటే చదువే ముఖ్యమన్నారు. సరైన పోషకాహార విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని కిశోర బాలికలకు సూచించారు. అదే విధంగా ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి అని అనా న్నరు. కిశోర బాలికల పెరుగుదల చాలా వేగంగా ఉంటుంది కనుక పోషక పదార్థాలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. జిల్లాలో కిశోర బాలికలకు 360 కిట్లను అందించడం జరిగిందన్నారు. 16 వస్తువులతో కూడిన ఈ కిట్‌లోని ప్రతీ వస్తువును ఉపయోగించుకోవాలని తెలియచేశారు. బాలికలు జీవితంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కె.లలిత కుమారి, డీసీపీఓ రత్నం ,జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త పల్లవి, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారం అనుమతి పొందాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

వైద్య సంస్థలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 ప్రకారం అనుమతి పొందాలని డీఎంఅండ్ హెచ్‌ఓ డా. గాయత్రి దేవి సూచించారు. సంగారెడ్డి పట్టణంలోని ఆసుపత్రుల్లో శుక్రవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం అనుమతి కొరకు ఏప్రిల్ నుంచి 2024 జూన్ 15 వరకు దరఖాస్తు చేసుకున్న వైద్య సంస్థల వివరాలు కలెక్టర్ వెబ్‌సైటులో ఉన్నాయన్నారు. ఈ సంస్థలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే.. సరియైన ఆధారాలతో జల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. జిల్లాలో ఉన్న వైద్య సంస్థల పరిశీలన కోసం 7 బృందాలను నియమించినట్టు చెప్పారు. ఇప్పటివరకు ఏవరైనా దరఖాస్తు చేసుకోకుండా ఉంటే.. ఆ సంస్థలపై రెండు లక్షల వరకు జరిమానా విధిస్తామన్నారు. అంతేకాకుండా వాటిని మూసి వేస్తామన్నారు.కాబట్టి దరఖాస్తు చేసుకోని వారు జూలై 5 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేని యెడల కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంగారెడ్డిలోని సాహితి హాస్పిటల్‌లో పరిశీలనకు వెళ్లగా.. అందులో స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి ప్రతీ నెలా సమర్పించకపోవడంతో.. స్కానింగ్ రూమ్‌ను మూసివేశారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులన్నీ సరియైన రికార్డను నిర్వహించాలని, ఆసుపత్రికి సంబందించిన అన్నీ అనుమతులు బయో మెడికల్ వెస్టర్, పొల్యూషన్, ఫైర్ సర్టిఫికెట్లను పొంది ఉండాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు అర్థమయ్యే విధంగా తెలుగులో, ఇంగ్లీషులో వారి హక్కులు, బాధ్యతలను తెలియచేసే విధంగా రాసి ఉంచాలన్నారు. ఆసుపత్రి వారు విధించే ధరల పట్టికను తెలుగులో, ఇంగ్లీషులో రిసెప్షన్లో ప్రదర్శించాలన్నారు. లేకపోతే అట్టి ఆసుపత్రులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎవరైనా ఆర్ఎంపీ వైద్యులు తమ పరిధిలకు మించి రోగులకు చికిత్స చేస్తే.. వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎంబీబీఎస్, ఆయుష్, డెంటల్ వైద్యులు గాని క్లినిక్‌లు నడిపిస్తే వారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో అనుమతి తీసుకోవాలన్నారు.

'కార్పొరేట్ల' ప్రయోజనాల కోసమే బొగ్గు గనుల వేలం

- వేలంపాట ఆపకపోతే ప్రజా ఉద్యమం తప్పదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

అతిమేల మానిక్

నవతెలంగాణ-సంగారెడ్డి




కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే కేంద్ర బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటకు పూనుకున్నదని.. ఈ వేలంపాటను వెంటనే ఆపి.. సింగరేణికి నేరుగా కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంగారెడ్డి ఐబీ నుంచి న్యూ బస్టాండ్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానిక్ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర బీజేపీ ప్రభుత్వం వేలంపాటను వేస్తున్నదని.. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేట్ సంస్థలతో వేలంపాటలో పోటీపడాలనే స్థితికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. వాస్తవానికి శ్రావణపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రయివేటు సంస్థలకు అవకాశం కల్పించడం సరికాదన్నారు. రాష్ట్రం నుంచి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం సిగ్గుచేటు అన్నారు. బొగ్గు గనులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత సింగరేణి మిగిలేదేముంటుందని.. క్రమంగా సింగరేణి సంస్థను బలహీనపరిచి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా బొగ్గు గనుల వేలాన్ని అడ్డుకోలేకపోయారని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణి 40వేల మంది పర్మినెంట్ కార్మికులకు మరో 26,000 మంది కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదన్నారు. రికార్డు స్థాయిలో అతి తక్కువ ధరకే నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తున్న ఘనత సింగరేణి సంస్థకే చెందుతుందన్నారు. సింగరేణికి చెందిన 22 బొగ్గు బావుల్లో బొగ్గు నిల్వలు అడగండి పోయాయని కొత్త బ్లాకులో తవ్వకాలు ప్రారంభించాలని కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఇందుకు అనుమతించకుండా మోకాలు అడ్డుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల తెలంగాణ ప్రజానీకానికి తీవ్ర అన్యాయం జరుగు తుందన్నారు. కాబట్టి శ్రావణపల్లి బ్లాకుతో పాటు మిగతా బ్లాక్‌లను కూడా తక్షణమే సింగరేణి అప్పగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని కలుపుకొని కేంద్రం మీద ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకొని శాసనసభ తీర్మానం చేయాలని లేని పక్షంలో ప్రజానీకాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, జి.సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, నర్సింహులు, ప్రవీణ్, నాయకులు అశోక్, కృష్ణ, నాగభూషణం, శ్రీనివాస్, శివ, అనిల్, రాజు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గీతమ్‌లో విజయవంతంగా ముగిసిన వర్క్‌షాప్

- ఎఫ్‌జీపీఏలు, వాటి సామర్థ్యాలపై అవగాహన
- 40 మందికి సర్టిఫికెట్ల ప్రదానం

నవతెలంగాణ-పటాన్‌చెరు



'ఎఫ్‌జీపీఏలు, వాటి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవడం' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం జూన్ 27-28 తేదీల్లో (గురు-శుక్రవారాల్లో) నిర్వహించిన రెండ్రోజుల ప్రయోగాత్మక వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. ఫీల్డ్-ప్రోగ్రామబుల్ గేట్ అరేస్ (ఎఫ్ జీపీ)పై అధ్యాపకులు, పరిశోధకులకు సమగ్ర అవగాహన కల్పించడానికి, ఈ కార్యశాలలో ఎఫ్ జీపీ ఆర్కిటెక్చర్, డీజైన్ మెథడాలజీలు, ప్రోగ్రామింగ్ టెక్నికల్ పై దృష్టి సారించే సిద్ధాంతిక సెషన్‌లో పాటు ప్రాక్టికల్ ల్యాబ్ లను నిర్వహించారు. సిగ్నల్ ప్రాసెసింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, కృత్రిము మేథతో సహా వివిధ రంగాల్లో ఎఫ్ పీజీఏల బహుముఖ: అనువర్తనాలను అన్వేషించేలా ఇందులో పాల్గొన్న సదస్సులను ప్రోత్సహించారు. వాస్తవ-ప్రపంచ కేస్ స్టడీస్, ప్రాజెక్టుల ద్వారా కోర్ ఎల్ టెక్నాలజీస్ అప్లికేషన్ ఇంజనీర్ జీ. వేణుమాధవ్,బిజినెస్ డెవల ప్ మెంట్ మేనేజర్ కె.వినోద్ కుమార్లు మార్గనిర్దేశనం చేశారు. సంక్లిష్ట సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఎఫ్ జీపీ సామర్థ్యాన్ని వారు ప్రదర్శించారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న దాదాపు 40 మంది అధ్యాపకులు, పరిశోధక- సీజ్ విద్యార్థులకు, కార్యశాల విజయవంతంగా పూర్తయ్యాక ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి అతిథులను స్వాగతించి, సదస్యులకు పరిచయం చేయగా, కార్యశాల నిర్వాహకుడు ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల వందన సమర్పణ చేశారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు మంజూరు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర ఆధ్వర్యంలో టీజీ ఎస్పీడీసీఎల్ సర్కిల్ సంగారెడ్డి ఎస్ఈ సీ.మాధవరెడ్డికి జిల్లా కలెక్టర్ కార్యలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. అందోల్ మండలం చందంపేట గ్రామంలో వ్యవసాయానికి సరఫరా అయ్యే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లల్లో అధిక లోడ్ వల్ల తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతున్నదన్నారు. దాంతో ట్రాన్స్‌ఫార్మర్లు, బోర్ మోటర్ లు కాలిపోతున్నాయన్నారు. అనేకమంది రైతులు విద్యుత్ స్తంభాలు వేయడనికి డీడీలు కట్టి ఏండ్లు గడుస్తున్నా.. సంబంధిత అధికారులు విద్యుత్ స్తంభాలు ఇప్పటి వరకు వేయలేదన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా రైతులు వెదురు కట్టేలా మీద విద్యుత్ వైర్లు వేసి సరఫరా చేసుకుంటున్నారన్నారు.ఈదురుగాలికి కట్టెలు కూలిపోయి వైర్లు ప్రమాదకర స్థితిలో పొలంలో, దారిలో పడుతున్నాయన్నారు. దాంతో విద్యుత్ ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి చందంపేట గ్రామంలో రైతుల పొలాలకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయడానికి అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లు, విద్యుత్ స్తంభాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల రామస్వామి,కోణ్యాల శివకుమార్, మంగళి లక్ష్మయ్య ఎం.డి. మహబూబ్ అలీ, కొన్యాల శంకరయ్య, కృష్ణ మూర్తి,గొల్ల నర్సింలు, కాలాలి లక్ష్మ గౌడ్, కొన్యాల శ్రీనివాస్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బాచేపల్లి ఎంపీటీసీకి ఘన సన్మానం

నవతెలంగాణ-కల్హేర్



నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామ ఎంపీటీసీ పదవీ కాలం ముగియడంతో నారాయణఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి పత్తిగారి శ్రీకాంత్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎంపీటీసీని శాలువాతో ఘనంగా సన్మానించి శుక్రవారం పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గడచిన గత ఐదేండ్లు ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఇకముందు కూడా రాజకీయంగా భవిష్యత్తులో తనవంతుగా గ్రామానికి సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్లోల సంగారెడ్డి రెడ్డి, సంఘం అధ్యక్షుడు కృష్ణ, ప్రవీణ్, శివ, తుకారం, బంజ నగేష్, ప్రభాకర్, సాయిలు, ఇమ్మయ్య పెంటయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాజిపల్లి, గడ్డపోతారం కాలుష్య సమస్యను పరిష్కరించండి

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని కాజిపల్లి, గడ్డపోతారం ప్రాంతాల్లో కాలుష్య సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలుష్య నివారణ పోరాట సమితి నాయకులు దండే రమాకాంత్ బృందం శుక్రవారం రామచంద్రపురం కాలుష్య నియంత్రణ మండలి బోర్డ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కుమార్ పాటక్, టాస్క్‌ఫోర్స్ అధికారి ప్రసన్నారని, రఘు తదితరులతో ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. ఖాజిపల్లి, గడ్డపోతారం కాలుష్య సమస్యపై ప్రత్యేకంగా ఫిర్యాదులు అందించడానికి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి జూలై 1న సోమవారం అపాయింట్‌మెంట్ తీసుకున్నామని తెలిపారు. అలాగే ఖాజీ పల్లి, గడ్డ పోతారం, కిష్టయ్యపల్లి, గండిగూడం గ్రామాల్లో అత్యవసర వైద్య పరిస్థితి ఏర్పాట్ల విషయమై నేడు(శనివారం) రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజ నర్సింహను కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు వారు చెప్పారు. ఖాజీపల్లి గ్రామానికి 231కే/ఎస్ మరియు 224కే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాల్సిందిగా అధికా రులకు విజ్ఞప్తి చేశారు. కాలుష్యం కారణంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా సహజ సిద్ధమైన వాతావరణం ఉండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కాలుష్య నివారణ పోరాట సమితి ప్రతినిధులు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.



వర్షం కోసం గ్రామ దేవతలకు పూజలు

నవతెలంగాణ-ఝరాసంగం

వర్షాలు కురువాలని మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామంలో గ్రామస్తులు గ్రామదేవతలకు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ శివారులోని రామేశ్వర ఆలయంలో అభిషేక కార్యక్రమాలను చేసి లింగాన్ని జలంతో నింపి పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్ల నుంచి డప్పు చప్పులతో మహిళలు ఆలయ వద్దకు వెళ్ళి పూజలు చేసి నైవేద్యాలు సమర్పించుకున్నారు. ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంజన్న, గుండప్ప, సంగారెడ్డి, మారుతి పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE II Addl JUNIOR CIVIL JUDGE MOBILE COUNT AT SANGAREDDY

O.S.NO. 419 OF 2024

Between:
Smt. Kokkirala Vijaya & others. ...Plaintiffs.

AND

1. To whom soever concern
2. The Tahsildar, Ameenpur. ...Defendants.

To
To whomsoever concern.

NOTICE

Whereas the plaintiffs filed the above suit for declaration to declare the Plaintiffs as Legal heirs of deceased Late Kokkirala Surya Rao. The case is posted on 10-07-2024 for appearance if any persons are having claim or objections they can appear before the said court on the said date at 10.30 a.m. if fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //

T. SRILATHA,
Advocate,
Sangareddy.
Cell: 9441246624 .

తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం మెదక్ ఆర్డీవో రమాదేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను త్వరత గతిన పూర్తి చేయాలన్నారు. సిబ్బంది కార్యాలయంలోకి వచ్చే ప్రతి ఒక్కరికి సేవలందించాలని వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ గౌడ్ ధరణి ఆపరేటర్ రవి, కార్యాలయ సిబ్బంది కళ్యాణ్, నవీన్,శివ, సత్యనారాయణ శ్రీనివాస్, సందీప్, రాజలింగం, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

సీఐని సన్మానించిన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు



నవతెలంగాణ-మనోహరాబాద్

తూప్రాన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన సీఐ రంగా కృష్ణను శుక్రవారం సీఐటీయూ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్‌రెడ్డి, టీజీ యూ ఈ ఈయూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. రవీంద్రప్రసాద్, అడ్వైజర్ స్వామి తదితరులు ఉన్నారు.

పచ్చి రొట్టెతో అధిక దిగుబడి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి యాదగిరి జీలుగు పొలాన్ని శుక్రవారం పరిశీలించారు. పచ్చి రొట్టెతో రసాయనిక ఎరువులు వేయడం తగ్గించవచ్చని తెలియజేయడం జరిగింది. అలాగే పచ్చి రొట్టె కుళ్ళి ఎరువుగా మారి మంచి దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. చీలపల్లి, బురుగుపల్లి గ్రామాలలో వరి నారు మడులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మమత, సుభాష్ రైతులు మహిపాల్ రెడ్డిలు ఉన్నారు.

ఎల్ఓసీ అందజేత

నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి



నవ తెలంగాణ -వెల్దుర్తి

మండల పరిధిలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామానికి చెందిన బేబీ గాయత్రి అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా చికిత్స కోసం రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేశారు. శుక్రవారం నర్సాపూర్‌లోని ఏఆర్ఆర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి బాధితుల కుటుంబ సభ్యులకు వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ఎల్‌వోసీని అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐగా రంగకృష్ణ



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ నూతన సీఐగా రంగకృష్ణ బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన రెడ్డబోయిన కృష్ణ స్థానంలో సీఐగా బాధ్యతలు చేపట్టారు. సిద్దిపేట క్రైమ్ బ్రాంచ్ నుంచి బదిలీపై తూప్రాన్‌కి సీఐగా రావడం జరిగింది. తూప్రాన్ సర్కిల్ పరిధిలోని డ్రగ్స్ వినియోగించిన, సరఫరా చేసిన,ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ ఆంక్షలు, శాంతి భద్రతలు పటిష్టంగా అమలు చేస్తామని సీఐ రంగకృష్ణ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు.

ఎరువులు పిఓఎస్ మెషిన్ ద్వారా విక్రయించాలి

ఏవో దీపిక.



నవ తెలంగాణ-నర్సాపూర్

రైతులకు, డీలర్లు పిఓఎస్ మెషిన్ ద్వారానే ఎరువులు, విత్తనాలు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారిణి దీపిక అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుకాణాల యజమానులు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా నాణ్యమైన విత్తనాలు ఎరువులు విక్రయించాలని ఆమె డీలర్లకు సూచించారు. డీలర్లు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ వారికి ఎరువుల స్టాక్ రిజిస్టర్లు రోజువారి అప్డేట్ చేయాలని డీలర్లను ఆదేశించారు. ఎరువుల విక్రయాలలో డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు

రామరాజుకి భక్తిరత్న, మహానంది జాతీయ పురస్కారం

- ఆధ్యాత్మిక సేవలు చేస్తున్న రామకోటి రామరాజు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణానికి చెందిన ఆధ్యాత్మిక సేవలందిస్తున్న రామకోటి రామరాజు భక్తిరత్న మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈనెల 30వ తేదీన కరీంనగర్‌లో పురస్కారాన్ని ప్రధానం చేయనున్నారు. తెలుగు వెలుగు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, మహారాష్ట్రల నుంచి వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన వారికి జాతీయ స్థాయిలో పురస్కారాలను ఈ నెల 30వ తేదీ ఆదివారం కరీంనగర్‌లో ప్రధానం చేయనున్నారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారానికి ఎంపికయ్యారని సంస్థ చైర్మన్ పోలోజు రాజకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలోజు రాజకుమార్ మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 25 సంవత్సరాల నుంచి చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు గుర్తించి ఇస్తున్న భక్తిరత్న జాతీయ పురస్కారమన్నారు. పాతికెళ్ళ నుంచి నిర్విరామంగా రామ నామమే ప్రాణంగా భావించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తూ వారికి ఆధ్యాత్మిక మార్గాన్ని చూపిస్తూ, లోక కళ్యాణార్థం ఎన్నో యజ్ఞ యాగాలు నిర్వహించి, ఎన్నో ధార్మిక, సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. భద్రాచల దేవస్థానమే సాక్షాత్తు మరో భక్త రామదాసుగా కీర్తించి ఘనంగా సన్మానించిన గొప్ప రామభక్తుడు రామకోటి రామరాజు అని, ప్రజలను భక్తి మార్గం వైపు మళ్లె విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజు అభినందనీయులన్నారు.

చెంచు మహిళ ఈశ్వరమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- డీబీఎఫ్ జాతీయ నాయకుల శంకర్





నవతెలంగాణ- గజ్వేల్

చెంచు మహిళ ఈశ్వరమ్మపై అత్యంత పాశవికంగా దాడి చెసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని మహిళ, ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లో డీబీఎఫ్ పిర్యాదు చేసినట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పీ.శంకర్, రాష్ట్ర కల్పన, మానవ హక్కుల వేదిక సభ్యులు సంజీవ్, శ్రావ్య తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులకు ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం హైదరాబా ాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్న ఈశ్వరమ్మను దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,రాష్ట్ర కల్పన, మానవ హక్కుల వేదిక హైదరాబాద్ యూనిట్ సభ్యులు సంజీవ్, శ్రావ్య బృందం పరామర్శించడం జరిగిందన్నారు. మానవ మృగమైన ప్రధాన నిందితుడు బండి శివను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈశ్వరమ్మ భూమిని వారికి అందచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం రూ.5లక్షల నష్టపరిహారం అందజేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లు స్పందించి బాధితురాలి తరపున నిలబడాలని కోరారు

ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి
- వైద్యాధికారుల సేవలు గురించి రోగులతో ఆరా
- పశు వైద్యాధికారులు సమయపాలన పాటించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-వెల్దుర్తి

జిల్లాలో ధరణిలో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెల్దుర్తి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పశు వైద్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి, పురోగతిని కలెక్టర్ పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు తహశీల్దార్ తులసీరాంకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహశీల్దార్‌లు రోజువారిగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయంలో 100 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటి పరిష్కార దిశగా సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందించాలని మందుల కొరత లేకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు ఎలా వస్తున్నారు. ఏ విధమైన మందులు ఇస్తున్నారు ఎలా సమయపాలన పాటిస్తున్నారు, సదుపాయాలు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులు, మందులను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంను పరిశీలిస్తూ పశువులు రోగాల బారిన పడకుండా కాపాడాలని పశువైద్యాధికారులకు సూచించారు. పశు వైద్యాధికారులు సమయపాలన పాటించాలన్నారు. ప్రాథమిక పశువైద్య కేంద్రంలో పలు రకాల మందులను పరిశీలించారు. పశువైద్యాధికారుల హాజర నమోదును పలు రికార్డులను పరిశీలించారు.

పశువైద్యాధికారులపై ఫిర్యాదు

స్థానికుడు కుమ్మరి రాములు కలెక్టర్‌కు పశువైద్యాధికారులపై ఫిర్యాదు చేశారు సరైన సమయానికి రావడంలేదని, పశువులకు సరైన వైద్యం అందించడం లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇదే మాదిరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కూడా డాక్టర్లు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళ్తున్నారో తెలియడం లేదని, రోగులకు అందుబాటులో ఉండడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే



స్పందించి ఫోన్ నెంబర్ ఇప్పించారు సమయపాలన పాటించని వైద్య సిబ్బందిపై తనకు వెంటనే ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులసీరామ్, ఎంపీడీవో విజ్ఞేశ్వర, ప్రాథమిక వైద్యురాలు సౌజన్య, పశువైద్యులు రేఖా రసజ్ఞ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే సునితా రెడ్డి



నవ తెలంగాణ-కౌడిపల్లి

వర్షాకాలం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో ప్రతి సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలకు సమస్యలు లేకుండా సమస్యలపై పోరాడి దిగ్విజయంగా పదవి కాలం పూర్తి చేసుకున్నందుకు మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలకు పేర్లు మార్చి వాటిని కొత్త ప్రభుత్వం కొనసాగించడం సంతోషకరమన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లోని ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తెస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. అధికారులు వర్షాకాలం దృష్ట్యా అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా గ్రామాల్లో సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం సభలో ఐబీ అధికారులు రాకపోవడంతో ఎంపీడీవోను ఎమ్మెల్యే సునితారెడ్డి ప్రశ్నించారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వారే సభలకు రాకపోతే ప్రజల గోడు ఎవరికి చెప్పుకోవాలంటే అసలు సమావేశం ఉన్నట్లు అధికారులకు సమాచారం ఉందా అంటూ ఎంపీడీవోను ఎమ్మెల్యే ప్రశ్నించారు. 24 గంటల కరెంటు రైతులకు అందుతుందా లేదా, అంగన్వాడి సరుకులలో ఏదైనా సమస్య ఉందా, పలు సమస్యలపై సునీతా రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రభుత్వం నుంచిడి అధిక నిధులు మంజూరు చేయించి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీతా రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచులకు శాలువా పూలమాలతో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు, వైసీపీ నవీన్, ఎంపిటిసిల పురం మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామ గౌడ్ జడ్పిటిసి కవిత అమర్ సింగ్, కోఆప్షన్ మన్సూర్, ఎంపీడీవో శ్రీనివాస్, డిఈ అమరేష్, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధిలో ముందున్నాం

- మండలాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెల్లాలి
- ఐదు సంవత్సరాలు సహకరించి నాతో అభివృద్ధిలో పాలుపంచుకున్న అధికారులకు అభినందనలు
- మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్



నవతెలంగాణ-మనోహరాబాద్

తాను ఎంపీపీగా ఐదు సంవత్సరాలలో మండల అభివృద్ధిలో పాలుపంచుకుని అభివృద్ధిలో ముందుంచిన మండల అధికారులు, ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలుపుతున్నట్లు ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ పేర్కొన్నారు. మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీటీసి, అధికారులు మండల ప్రజల సహాయ సహకారాలతో మండలాన్ని అభివృద్ధిలో ముందుంచగలిగామన్నారు. నూతనంగా మండలం ఏర్పడిన నాటి నుంచి తహశీల్దార్, పోలీస్‌స్టేషన్, ఐటిసి భవన నిర్మాణం, ఎంపీడీవో కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో ప్రజలకు సత్వర పనులు చేయడానికి అందుబాటులో ఉంచడానికి వీలుకలిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ తూప్రాన్ మండలం నుంచి మనోహరాబాద్‌ను వేరు చేయడంతోనే తమకు ఈ అవకాశం లభించిన్నారు. దాంతో పాటు మండల అభివృద్ధికి కేసీఆర్ ఇచ్చిన నిధులతో మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మండలంలో జరిగిన అభివృద్ధిలో ప్రతి ఒక్క అధికారి, ఎంపీటీసి ప్రజల సహయ సహకారాలు ఎంతగానో ఉన్నాయని దాంతోనే మండలాన్ని జిల్లా స్థాయిలో ఉన్నత స్థానంలో ఉంచగలిగామన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో రెండు సంవత్సరాలు కరోనా మహమ్మారి కారణంగా గ్రామాలలో అభివృద్ధి చేయలేక పోయామన్నారు. కాని ఆ సమయంలో ప్రజల మధ్యన ఉంటూ వారికి సహకారాన్ని అందిస్తూ వారి యోగక్షేమాలను చూసుకోవడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి ఎంపీటీసి, అధికారులు సహకరించడంతోనే మండలాన్ని అభివృద్ధిలో ముందుంచామన్నారు. అలాగే ఇకముందు కూడా మండలంలో ఇలాగే పనిచేసి మండలాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ ఆకాంక్షించారు. అనంతరం ఎంపీపీగా పదవి కాలం ముగుస్తుండడంతో ఎంపీపీ పురంనవనీత రవిముదిరాజ్, ఎంపీటీసిలు, అధికారులను వారు సన్మానించి జ్ఞాపికలను బహూకరించారు. సభ ప్రారంభంలోనే పలు శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ కౌశికారెడ్డి, ఎంపీటీసి పొట్టోల్ల లత వెంకటగౌడ్, కోఆప్షన్ మున్వర్, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి, ఏవో స్రవంతి, పీహెచ్‌సి డాక్టర్ వికాస్, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ వీసీని తొలగించాలి

- నిరసన తెలుపడం నేరమా?
- నిరసన తెలిపితే యూనివర్సిటీ నుంచి వెలివేస్తారా?
- మళ్ళీ వెలివేతల పర్వానికి తెర లేపిన యునివర్సిటీ యాజమాన్యం
- సస్పెన్షన్ ఎత్తివేయకుంటే చలో హెచ్‌సీయూకు పిలుపు
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్



నవతెలంగాణ-మనోహరాబాద్/తూప్రాన్

హక్కుల కోసం నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ నాయకులను సస్పెన్షన్ చేసిన హెచ్‌సీయూ వీసీని తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తూప్రాన్ హై స్కూల్ ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వీసీ గెస్ట్ హౌస్ ముందు స్టూడెంట్స్ యూనియన్ హక్కుల కోసం నిరసన తెలియజేసినందుకుగాను, విద్యార్థుల చేత ఎన్నుకోబడ్డ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్, మాజీ విద్యార్థి సంఘం నాయకులను, ఎస్ఎఫ్ఐ నాయకులను మొత్తం ఐదుగురిని క్యాంపస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్టుగా యూనివర్శిటీ యాజమాన్యం నిర్ణయం తీసుకోవడం అప్రజాస్వామికమన్నారు. సస్పెన్షన్ కాబడ్డ ఈ ఐదుగురు కూడా చాల నిరుపేద కుటుంబాల నుంచి అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవారన్నారు. ఈ సస్పెన్షన్‌తో వారి చదువులు, స్కాలర్షిప్లు అన్నీ ప్రశ్నార్థకంలో పడనున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విశ్వవిద్యాలయంలో ఎనిమిదేళ్ళ కిందట రోహిత్ వేములను ఇదే రకంగా వెలివేసి అతని హత్యకు యూనివర్శిటీ యాజమాన్యం కారణమైందో తెలిసిందేనన్నారు. యూనివర్శిటీలో మళ్ళీ పెరుగుతున్న నిరంకుశత్వాన్ని, అణచివేతను ఎలుగెత్తి చాటుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యవాదులందరు దీనిని తీవ్రంగా ఖండించి జరగబోయే ఉద్యమానికి మద్దతు తెలపాలని ఆయన కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వీసి అకాడమిక్ ప్రొఫెసర్‌లాగా కాకుండా రాజకీయ నాయకుడిగా వ్యవహరిస్తూ విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించకుండా ఆరు నెలలపాటు అప్రజాస్వామికంగా, నిరంకుశంగా సస్పెన్షన్ విధించడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. దేశంలోని సెంట్రల్ యూనివర్సిటీలో విసీలుగా నియమింపబడ్డ వారు ఆర్ఎస్ఎస్ వ్యక్తులుగా చలామణి అవుతున్నారని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విసీని రీ కాల్ చేయాలని రాష్ట్రపతిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రవీణ్, జగన్ , తూప్రాన్ డివిజన్ కార్యదర్శి కార్తీక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

- ఎంపీడీవో లక్ష్మినర్సింహులు



నవతెలంగాణ- కొల్చారం

వర్షాకాల దృష్ట్యా పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి పాటించాలని ఎంపీడీవో లక్ష్మి నరసింహ అన్నారు. శుక్రవారం మండలంలోని అంసానిపల్లి, సంగాయిపేట గ్రామాల్లో వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని మురికి కాలువలను ఎప్పటికప్పుడు పారిశుధ్యం లోపించకుండా చూసుకోవాలని, పైపులైన్ లీకేజలు లేకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ సిబ్బందిపై ఉందన్నారు. అలాగే పిచ్చి మొక్కల తొలగింపు, మంచినీటి సరఫరా ట్యాంకుల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి నెల వ్యవదిలో రెండు సార్లు దోమల నివారణకు ఫాగింగ్ చేయించడం, మురికి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్థానిక పంచాయతీ సిబ్బందికి సూచించారు. అంతకుముందు గ్రామాల్లో నిర్వహిస్తున్న డ్రైడే పనులను లక్ష్మినర్సింహులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్కాపూర్‌లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలం ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికే శాస్త్రవేత్త రవికుమార్ మాట్లాడుతూ జీవన ఎరువుల ప్రాముఖ్యత, భూమిలో సేంద్రియ కర్బనం పెంపొందించడంపై, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ పచ్చి రొట్టె ఎరువుల ప్రాముఖ్యత మరియు పంటల్లో అధిక దిగుబడి సాధించడానికి అన్ని రకాల మెలకువలను రైతు సోదరులకు తెలియజేశారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి నర్సయ్య మాట్లాడుతూ డ్రిప్పు , స్ప్రింక్లర్ లు, కూరగాయ నారు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలపారు . ఆయిల్ పామ్, ఖర్జూర పంటల ప్రాముఖ్యతను వివరించారు. ఏడీఏ నర్సాపూర్ సంధ్యారాణి జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటిని వాడే విధానం తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని పంటల గురించి వివరించి కావాల్సిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన నిర్వహించినందుకు వ్యవసాయ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరపాలని కోరినారు. ఏఈఓ సింధు మల్కాపూర్ వ్యవసాయ ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి రచన, ఏఈఓ సంతోష్ కుమార్, గ్రామ కార్యదర్శి అరుణ, తాజా మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అకారణంగా నా రైస్ మిల్‌ను సీజ్ చేశారు


- నా బియ్యం లెక్క తేల్చండి
- రైస్ మిల్ వ్యాపారి
- నోముల పాండురంగం ఆవేదన



నవతెలంగాణ-నర్సాపూర్

తనకు ముందస్తుగా ఎటువంటి నోటీసు జారీ చేయకుండానే అకారణంగా సివిల్ సప్లై అధికారులు నా రైస్ మిల్‌ను సీజ్ చేయడమే కాకుండా నన్ను జైలుకు పంపించారని నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ సమీపంలోని శ్రీ మహాలక్ష్మి బిన్నీ రైస్ మిల్ యజమాని నోముల పాండురంగం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మార్చి 12వ తేదీన నా రైస్ మిల్ ను సివిల్ సప్లై అధికారులు అకారణంగా సీజ్ చేశారని తెలియజేశారు. నా రైస్ మిల్ నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు (ట్రాక్ షీట్) లేకుండా తీసుకెళ్లిన 350 క్వింటాళ్ల బియ్యం లెక్క తేల్చాలని సివిల్ సప్లై అధికారులను ప్రశ్నించారు. సివిల్ సప్లై అధికారులు ఇటీవల నేను సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటే నాపై క్రిమినల్ కేసు పెట్టి జైలుకు పంపించాలన్నారన్నారు. నేను బెయిల్ తీసుకొని బయటకు వచ్చేసరికి నా రైస్ మిల్ నుంచి అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా 350 క్వింటాళ్ల బియ్యాన్ని అక్రమంగా మెదక్ సమీపంలోని లక్ష్మీ నగర్ సాయి వెంకటేశ్వర రైస్ మిల్‌కు సివిల్ సప్లై అధికారులు తరలించారని ఆరోపించారు. అక్రమంగా నా రైస్ మిల్ నుంచి బియ్యం తరలించినట్లు ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. సీఎంఆర్ బియ్యం కోసం ఓవైపు ప్రభుత్వం కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తే సివిల్ సప్లై అధికారులు సీజ్‌లో ఉన్న నా రైస్ మిల్ నుంచి అక్రమంగా బియ్యం తరలించడం విచారంగా ఉందన్నారు. తాను ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తప్పనిసరిగా చెల్లిస్తానని ఆయన అన్నారు. సివిల్ సప్లై అధికారులు తన రైస్ మిల్‌ను ఎందుకు సీజ్ చేశారో చెప్పాలని, తన రైస్ మిల్ నుంచి తీసుకువెళ్లిన బియ్యం లెక్క తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు లేకుంటే సివిల్ సప్లై అధికారులకు కోర్టు ద్వారా లీగల్ నోటీస్ పంపిస్తానని హెచ్చరించారు.

తహశీల్దార్‌కు నస్కల్ గ్రామస్తుల వినతి



నవతెలంగాణ - నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బీడీ కార్మికులు శుక్రవారం స్థానిక తహశీల్దార్ సురేష్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుంచి గ్రామంలోని బీసీ కాలనీలో నివాసముంటున్నామన్నారు. గ్రామానికి చెందిన కొంతమంది బీడీ కార్మికులు వారి అవసరాల నిమిత్తం వారి ప్లాట్లను అమ్ముకోవడం జరిగింది. మా దగ్గర భయనామ, బాండు కాగితాలు ఉన్నాయని ఎవరి దగ్గర మేము అన్యాయంగా ప్లాట్లు తీసుకోలేమన్నారు. తమపై గొడవకు వస్తున్న వారి దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే అధికారులకు చూపించాలన్నారు. ఇకనైనా నివాసముంటున్న తమకు అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్, కుమార్, మంగళి నర్సింలు, రేణుక, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి

నవతెలంగాణ- జగదేవ్‌పూర్



జగదేవపూర్ మండలం అంతాయిగూడ గ్రామానికి చెందిన సూర నర్సయ్య, కొండయ్యలు గ్రామంలో సర్వే నంబర్ 164లో గత యాభై ఆరవై ఏళ్లకు పైగా సాగు చేసుకుంటు కబ్జాలోనే ఉంటున్నారు. కాగా ఇటివల పహణీలో చూసుకునేసరికి రెండు ఎకరాల భూమి కట్ అయిందని, కట్ అయినా భూమి గ్రామానికి చెందిన తిగుళ్ల కిష్టయ్య పేరు మీద వస్తుందని తెలిపారు. గ్రామ మాజీ సర్పంచ్ మరో ఇద్దరు వ్యక్తులు కలిసి తమ భూమిని మా పేర్లపై పట్టా చేస్తామని నమ్మించి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుసార్లు తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారుకు విన్నవించినా ఫలితం లేదని,ఆర్డీఓ దృష్టికి తీసుకపోయినట్లు తెలిపారు. తమకు న్యాయం చేయకపోతే సీఎం దృష్టి వరకు ఈ విషయాన్ని తీసుకుపోతామన్నారు. వెంటనే అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కృష్ణమోహన్‌కు వినతి పత్రం అందజేయగా వీరి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చెస్తామని తెలిపారు.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలి

- గ్రామ పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు భోగిసాయి కుమార్

నవతెలంగాణ-కొండపాక



గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని కుకునూరుపల్లి మండల గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షుడు భోగి సాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గత 8 నెలలుగా తమకు వేతనాలు రావడం లేదని అప్పులు తీసుకువచ్చి కుటుంబాలను పోషించుకుంటున్నామని మండలంలో గ్రామపంచాయతీ సిబ్బంది విధులలో ఉన్నారని వారికి వెంటనే వేతనాలను చెల్లించాలని సాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మాకు వచ్చే అరకొర వేతనాలను నెలల తరబడిచెల్లించడం లేదని కుటుంబాల పోషణ భారంగా మారిందని, ప్రతిరోజు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ఉదయం నుంచి సాయంకాలం వరకు గ్రామం కోసం పాటుపడుతున్న మాకు వేత నాలు సకాలంలో చెల్లించాలని, తమ సమ స్యలపై ప్రభుత్వ అధికారులు స్పందించి తమకు వేతనాలు అందే విధంగా చూడాలని ఆయన కోరారు.

మద్దూరు తహసీల్దార్‌గా సంజీవ్ కుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు తహసీల్దార్‌గా సంజీవ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మద్దూరులో తహసీల్దారుగా పనిచేసిన అనంతరెడ్డి అక్కన్నపేట తహసీల్దారుగా బదిలీపై వెళ్లగా, అక్కన్నపేట తహసీల్దారుగా విధులు నిర్వర్తించిన సంజీవ్ కుమార్ మద్దూర్ తహసీల్దార్‌గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ గోపాల్ ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్ సంజీవ్ కుమార్‌కు, బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ అనంతరెడ్డిలకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ అనంతరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న అనంత రెడ్డికి రెవెన్యూ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌గా అనంతరెడ్డి చేసిన సేవలను సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ గోపాల్, ఆర్ఐ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల పట్ల సహాయం చేసే మనసుండాలి

నవతెలంగాణ-జగదేవ్‌పూర్



సహాయం చేసే గుణముండలి కానీ మనుషలతో పనేముంది అంటూ దారిన పోయే కొమురోజు మల్లయ్య శుక్రవారం ఉదయం జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశాల ముందు ఆగి వీచే గాలిలో వంట చేస్తూవుంటే గమనించిన నవతెలంగాణ రిపోర్టర్, అక్షర పాఠశాల కరెస్పాండెంట్ గుర్జకుంట రామస్వామి పలుకరించగా తన పరిస్థితి వివరించాడు. తన కొడుకు కోసం తోపుడు బండిలో అమ్మను తీసుకొని భువనగిరి వెళ్ళి తిరిగి కొమురవెల్లి వెళున్నట్లు తెలిపారు. తోపుడు బండిలో తన అమ్మ ఉంది బండితో అమ్మను తోచుకుంటు ప్రయాణాన్ని సాగిస్తున్నారు. అన్నం తిన్నారా అని అడుగగా ఈ పూటకు తిన్నాం కానీ బియ్యం అయిపోయాయని ఆశముఖంతో తెలుపగ వారికి సహాయం చేయాలనే మనసుతో వృద్ధులకు వంటకు సరిపడా కిరణం సరుకులు అందించి ఉదార గుణాన్ని చాటుకున్నారు. వృద్ధుల పట్ల అందరూ కూడా ఇలాంటి వారికి సహాయాన్ని అందించి ఉన్నతమైన గుణాన్ని చూపించాలని కోరుతున్నారు. వృద్ధుల పట్ల ప్రేమ అప్యాయత కలిగి ఉండాలన్నారు. దేవుడు ఎక్కడో లేడు కానీ ఆపన్న ఆస్తం కోసం ఎదురుచూసే వారిలో దేవున్ని చూసుకోవాలన్నారు. సహాయం చేసే మనసు కలిగి ఉండాలి అన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం ఖాతావాగు నుంచి శుక్రవారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లలను పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్, రాజగోపాల్ పేట పోలీసులు తెలిపారు. ఖాతా గ్రామానికి చెందిన పరమేశ్వర్, వీ.మహేందర్, జీ.పరమేశ్వర్ రెడ్డిలు మూడు ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని వచ్చిన సమాచారంపై ఖాతా గ్రామ శివారులో పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పీడీఎస్ రైస్ తరలించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

టీకాల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జగదేవ్‌పూర్



తెల్ల పశువుల్లో సోకే లంపి స్కిన్ (ముద్ద చర్మ) వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని బీ.ఎం.సీ.యూ మేనేజర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అలిరాజుపేటలో శుక్రవారం ముద్ద చర్మ వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమం వచ్చేనెల 10వ తేదీ వరకు కొనసాగుతుందని, తెల్ల పశువులకు ప్రాణాంతకంగా మారిన ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలను ప్రతి రైతు తమ పశువులకు విధిగా వేయించాలని కోరారు. గ్రామంలో 68 తెల్ల పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల రమేష్, ఓఎస్ హరిప్రసాద్, గోపాలమిత్ర యాదగిరి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

- బీజేపీ తొగుట మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం

నవతెలంగాణ-తొగుట



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు చిక్కుడు చంద్రం ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రం బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా రైతు భరోసా నిధులు రాకపోవడంతో రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేడు కాల యాపన చేస్తుందని ఎద్దేవా చేశారు. రైతులకు రైతు భరోసా ద్వారా ఎకరాకు రూ.15 వేలు వెంటనే విడుదల చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవు పలికారు. కౌలు రైతులకు రూ.12 వేలు అందించాలని కోరారు. రైతులు పండించిన పంటకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తానని, ఇప్పుడు మాట మార్చి సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే రైతులకు పెట్టుబడి సహాయాన్ని అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్

వర్షాకాలంలో మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని అన్ని వార్డుల్లో రోడ్లు, మురికి కాలవలు, చెత్తాచెదారాన్ని లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. అదేవిధంగా భారీ వర్షాలు కురిస్తే పురాణత ఇండ్లలో ఉండే వారికి పలు సూచనలు, సలహాలు చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సమావేశంలో 20 ఎజెండా అంశాలను మూడు టేబుల్‌గా విభజించి చర్చించామని అని చెప్పారు. ఎజెండా అంశాలను మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదించినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ఔట్ పేషెంట్‌ల సంఖ్య

నవతెలంగాణ- గజ్వేల్



వేసవిలో ఉష్ణోగ్రతలు మూలంగా ప్రజలు తీసుకుంటున్న ఆహారం నీరు వర్షాకాలంలో శరీరంలో మార్పులు చేర్పులు మూలంగా వచ్చే జబ్బులతో ప్రజలు ప్రభుత్వాసుపత్రిలో రోజురోజుకు ఔట్ పేషెంట్‌ల సంఖ్య పెరుగుతుంది. వర్షాలు అలపాదలప కురుస్తుండడంతో జ్వరాలు, దగ్గు తదితర వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్నారు. నెల నెల గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరుగుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గజ్వేల్‌లోని జిల్లా ఆసుపత్రి ముఖ్యం రోగాలతో సందడి కనిపిస్తుంది. కొందరైతే ప్రతిరోజు ఉదయం ఆసుపత్రికి వచ్చి మందులు తీసుకుంటున్నారు. మరి కొందరు ఆసుపత్రిలో చేరి చికిత్స చేయించుకుంటున్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతినెలకు కనీసం 15 వేల వరకు ఔట్ పేషెంట్ పెరుగుతున్నారు. ప్రభుత్వాసుపత్రి ముందు భాగంలో గార్డెన్‌లో రోగుల బంధువులతో కిటకిటలు ఆడుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సైతం నెలకు 5వేల వరకు ఔట్ పేషెంట్ ల సంఖ్య పెరుగుతుంది. గజ్వేల్ మండలంలో శ్రీగిరిపల్లి, అమ్మదిపూర్ గ్రామాలు ఉండగా అక్కడ కూడా సీజన్ వ్యాధుల్లో ఔట్ పేషెంట్‌లు పెరుగుతున్నారు. ఇదంతా వేసవికాలం ప్రభావం అని వైద్యులు భావిస్తున్నారు. గత నెలలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు వందమందికి పైగా జ్వరం వచ్చిన వారు వచ్చి చికిత్స చేయించుకున్నారు. ఈ నెలలో ఇప్పటివరకు 23 మంది డయోరియా కేసులు, 96 మంది జ్వరంతో బాధపడి చికిత్స చేసుకున్నట్లు ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. ప్రైవేట్ ఆస్పత్రిలో వందలాది చికిత్సలు పొందుతున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో సైతం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి, ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చి చికిత్సలు పొందుతున్నారు.



కేసీఆర్‌పై కాదు పరిపాలన మీద సమీక్ష చేయాలి

- రైతులకు శాపంగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం
- లక్ష లేదు తులం బంగారం లేదు
- 6 గ్యారంటీలు 13 హామీలు మంజూరు చేస్తే హరీష్ రావుతో పాటు మేము కూడా రాజీనామాకు సిద్ధం
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోనయ్య గారి ఎల్లయ్య




నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

కేసీఆర్ మీద సమీక్ష చేయకుండా ప్రభుత్వం పరిపాలన మీద సమీక్ష చేసి ప్రజలకు 6 గ్యారంటీలును అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోనయ్య గారి ఎల్లయ్య అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ మీద కక్ష కట్టి ఒకటి కంటే ఎక్కువ హామీలు ఇచ్చి ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు శాపంగా మారిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల ముందుకు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు ఇప్పుడు అందడం లేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయం రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, వృద్ధాప్య పెన్షన్లు, ఇప్పటివరకు నెలలు గడుస్తున్న ప్రభుత్వం వైపు ఎదురుచూస్తున్నారన్నారు. అదేవిధంగా కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలకు ఇంటి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తానని మంజూరు చేసి ప్రొసీడింగ్ కాపీలను ఇవ్వడం జరిగిందని వాటిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయకుండా ఇందిరమ్మ ఇల్లు అనే కొత్త పథకంతో ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ ,వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీలు హరీష్ ,స్వప్న ప్రభాకర్, నాయకులు పూసల కిషన్, రఘుపతి రెడ్డి, పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ వ్యక్తి పీవీ

- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటరమణ



నవతెలంగాణ -గజ్వేల్

ఎస్డీఆర్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా పీవీ జయంతి శుక్రవారం వేడుకలను నిర్వహించారు. ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహా మేధావి, దేశం గర్వించదగ్గ వ్యక్తిగా భారతరత్న మాజీ ప్రధాని, స్వర్గీయ పీవీ నర్సింహారావు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ కొనియాడారు. భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకొని కళాశాల సెక్రటరీ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆదేశాల మేరకు శుక్రవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడా సమీపంలో గల సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటరమణ మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు, అపర చానక్యుడుగా పేరుగావించి దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకొన్న మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు భావి తరాలకు ఆదర్శ ప్రాయుడని తెలిపారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఆయన చేసిన సంస్కరణల మూలంగా దేశంలో సాంకేతిక విప్లవం వచ్చి దేశ స్థితిగతులు మారాయన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రజలు గర్వపడాల్సిన పీవీ నరసింహారావు అందించిన స్ఫూర్తి మరువలేనిదన్నారు. తండ్రి ఆశయాలను కొనసాగించడానికి కళాశాల సెక్రటరీ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి విద్యా సంస్థలు స్థాపించి నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతో మంది విద్యార్థులకు విద్యాదానం చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేసి ఇక్కడి ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని, తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయడానికి కృషి చేయాలని సూచించారు. మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు జయంతి వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డాక్టర్ రంగు నిర్మల, డాక్టర్ స్వాతి, చెరుకు నరేష్ రెడ్డి, సౌమ్య, సౌందర్య, భారతి, ఈశ్వర్, బీ.అరుణ, లుబ్న, రాజేశ్వరి కృష్ణ, కే.అరుణ, ప్రవీణ్, కరుణాకర్, రజిత, అనిల్, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఇంకా అందని బుక్స్, డ్రెస్సులు



- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని ఎడ్యుకేషన్ హబ్‌లో బుక్స్, డ్రెస్‌లు పూర్తి స్థాయిలో ఇంకా అందలేదని త్వరితగతిన విద్యార్థులకు బుక్స్,డ్రెస్‌లు పంపిణీ చేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) అధ్వర్యంలో విద్యా హక్కుల ఉద్యమంలో బాగంగా శుక్రవారం ఎడ్యుకేషన్ హబ్‌కి వెళ్ళిన సందర్భంగా డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి బృందం దృష్టికి విద్యార్థులు ఈ విషయాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ గజ్వేల్ ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో 20 ఎకరాలలో బాలికల కోసం విద్యాహబ్. కిలోమీటర్ దూరంలో 40 ఎకరాలలో బాలుర కోసం ఎర్పాటు చేసిన విద్యాహబ్‌లో 6వ తరగతి నుంచి పీజీ వరకు ఒకే దగ్గర విద్య అందాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం నిర్మించిన ఎడ్యుకేషన్ హబ్‌లో ఈ ఆర్థిక సంవత్సరంలో బుక్స్,డ్రెస్‌లు పూర్తి స్థాయిలో ఇంతవరకు అందలేదన్నారు. ఒక వైపు ప్రైవేటుకు ధీటుగా విద్యానందిస్తామని చెబుతూనే మరొపక్క వసతులు కల్పించడం లేదన్నారు.బాల,బాలిక విద్యా సముదాయాల్లో 140 కోట్లతో నిర్మించిన ఆడిటోరియంలు శిథిలావస్థకు వచ్చినా పట్టించుకునే నాదుడేలేరన్నారు. మరుగుదొడ్లు, కిటికిలు ధ్వంసమై కొట్లాది రూపాయలు వృదాగాపాతున్నాయన్నారు. ఆడిటోరియం పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చి విద్యార్థుల చదువుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాసన్ పల్లి మైసయ్య,రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

పర్మిషన్ లేకుండా నడుపుతున్న మడ్యూలస్ స్కూల్‌ని సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్కూల్ ముందు ధర్నా



నవతెలంగాణ-సిద్దిపేట

అనుమతులు లేకుండా నడుపుతున్న మడ్యూలస్ పాఠశాలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ అధికారులను డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న మడ్యూలస్ స్కూల్ సీజ్ చేయాలని స్కూల్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్మిషన్ లేకున్న కొంతకాలంగా అడ్మిషన్స్ తీసుకుంటున్నారని, ఏలాంటి పర్మిషన్ లేకుండా పాఠశాల నడుపుతున్నారన్నారు. విద్యాసంస్థలు ప్రారంభమై 20 రోజులు అవుతున్న స్కూల్ పర్మిషన్ లేకుండా అడ్మిషన్ చేయడం సిగ్గుచేటని, విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. మడ్యూలస్ పాఠశాల యాజ మాన్యం వ్యాపారస్తులకు యూనిఫామ్, పుస్తకాలు ఇచ్చి అందిస్తున్నారని అన్నా రు. అనుమతులు లేకుండా 20 రోజులుగా నడుస్తాన్న విద్యాశాఖ అధికారులు స్కూల్‌ను తనిఖీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యాశాఖ అధికారుల పనితీ రు పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారని, మడ్యూలస్ స్కూల్ సీజ్ చేయకపోతే పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆముదలా రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్, నాయకులు తాడూరి భరత్ కుమార్, బత్తుల అభి, పాల్గొన్నారు.

సిద్దన్నపేటలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో ఎంపీటీసీ సభ్యులు బెదురు తిరుపతి ఆధ్వర్యంలో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో తిరిగి డ్రైడే ఆవశ్యకతను, చెత్తను సేకరించే విధానం గురించి తెలియజేశారు. అలాగే మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బెదురు తిరుపతి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రాగుల వీరారెడ్డి, వైద్య సిబ్బంది భాస్కర్ భట్ల, అంగన్వాడీ టీచర్ గంగా భవాని, ఆశా వర్కర్లు మమత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధరణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ భైరి నరేందర్ తండ్రి బాలయ్య, R/o. గజ్వేల్ పట్టణం మరియు మండలం, సిద్దిపేట జిల్లా వారు దిగువ తెలిపిన ఆస్తి అనగా SRO గజ్వేల్ వద్ద రిజిష్టర్డు సేల్‌డీడ్ నెం. 5173/2008 ద్వారా సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణం మరియు మండలం వద్ద గల సర్వే నెం. 326/RU లో 205.92 చ॥గజాలు విస్తీర్ణం ఓపెన్ ప్లాటుకు యజమాని మరియు స్వాధీనదారు అయి ఉండెరి. మరియు సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ అనగా SRO గజ్వేల్ యొక్క రిజిష్టర్డు సెల్‌డీడ్ నెం. 2539/2005 మరియు నా క్లయింటు యొక్క సదరు లింక్ డాక్యుమెంట్ నెం. 2539/2005 పోయినదని తదుపరి తెలియజేయ-డమైనది. సదరు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో దయచేసి నన్ను సంప్రదించగలరు. పై సదరు ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఏ విధమైన హక్కు, టైటిల్, ప్రయోజనం, క్లెయిమ్ లేదా అభ్యంతరం కల్గి ఉన్నచో ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 7 రోజులలోపు సంబంధిత అన్ని డాక్యుమెంట్లతో అతను /వారు వ్రాత పూర్వకంగా అట్టి విషయంను దిగువ సంతకందారునకు తెలియజేయ-గలరు, పైన తెలిపిన వ్యవధిలోపు ఎలాంటి క్లెయిమ్‌లు/ అభ్యంతరాలు రాని పక్షంలో మరియు అటు తర్వాత ఎలాంటి క్లెయిమ్‌లు స్వీకరించబడవు.

సం/- జి. భూమయ్య, అడ్వకేట్
గజ్వేల్, జిల్లా సిద్దిపేట.
సెల్ నెం: 9059050784

నర్సాయపల్లి వాసికి అగ్రికల్చర్ ఆఫీసర్ ఉద్యోగం

నవతెలంగాణ-మద్దూరు



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అద్వర్యంలో నిర్వహించిన అగ్రికల్చర్ ఆఫీసర్ పరీక్షలో మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన బద్దిపడిగె హన్మంత రెడ్డి చిన్న కూతురు భాను శ్రీ అగ్రికల్చర్ ఆఫీసర్‌గా రాష్ట్రవ్యాప్తంగా 109 ర్యాంకుతో ఉద్యోగం సాధించారు. భానుశ్రీ అగ్రికల్చర్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

చెంచు మహిళపై చేసిన హింసను ఖండిద్దాం

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

నవతెలంగాణ- గజ్వేల్



చెంచు మహిళ ఈశ్వరమ్మపై అత్యంత అమానవీయంగా హింసించి, అత్యాచారం చేసి హత్యచేయడానికి క్రూరమృగాల మాదిరిగ సభ్యసమాజం తలదించుకునే విధంగా ఉందని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏ గొండ స్వామి అన్నారు. శుక్రవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూల్ జిల్లా మూల చింతలపల్లి గ్రామానికి చెందిన దుర్మార్గులు తన ఉన్న భూమిని కాజేయడానికి ఆమెను అత్యంత క్రూరంగా ప్రవర్తించిన నీచులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రం, సత్తయ్య పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రకటించాలి

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీతో పాటు ఇతర కమిటీలను వెంటనే ప్రకటించాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, సర్దార్ ఖాన్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి నామినేటెడ్ పదవుల జాబితాను వారు అందించారు. నర్సారెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పార్టీకి నష్టం చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకపోయినట్లు వారు తెలిపారు. సోషల్ మీడియాలో కార్యకర్తలను నాయకులను రెచ్చగొడుతున్నారని వారు పేర్కొన్నారు. వెంటనే మార్కెట్ కమిటీలను ప్రకటించాలని పార్టీకి నష్టం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-చేర్యాల

ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు 2024-25 విద్యా సంవత్సరానికి చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రణీత శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆంగ్లము 1, చరిత్ర 1, రాజనీతి శాస్త్రం 1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్1,కామర్స్ 2 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత పీజీ కోర్సులలో 55 శాతం మార్కులతో పాసై ఉండాలని, (ఎస్సీ, ఎస్టీలకు 50 శాతం సరిపోతుంది)ఎన్ఈటీ, ఎస్ఈటీ.పీహెచ్‌డీ ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, జులై 2వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించ బడుతాయని అన్నారు.జులై 3వ తేదీన బుధవారం ఉదయం 10.30 నుంచి సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (స్వయం ప్రతిపత్తి) ఇంటర్వ్యూ నిర్వహించబడుతున్నట్లు పేర్కొన్నారు. మిగతా సమాచారం కోసం చేర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సంప్రదించాలన్నారు.

బీఆర్ఎస్‌లో అన్ని అనుభవించి పార్టీ మారడం దారుణం

- మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు

నవతెలంగాణ- గజ్వేల్



గత పది సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి పార్టీలో ఉన్నత పదవులు, మంత్రి పదవి, నామినేటెడ్ కార్పొరేషన్ స్థాయి పదవులు పొంది పార్టీలు మారడం దారుణమని గజ్వేల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బెండ మధు ఆవేదన చెందారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ కృషితో తెలంగాణ రాష్ట్రం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చేసిన ఘనత కూడా కేసీఆర్‌కు దక్కిందన్నారు. కానీ కేసీఆర్ పక్క ఉన్న నాయకులే పార్టీని వదిలి వెళ్లిపోవడం కార్యకర్తలకు నాయకులకు బాధ కలుగుతుందన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, కేశవరావు లాంటి నాయకులను కేసీఆర్ ఎంతో నమ్మకంతో వారి పదవులు ఇచ్చారన్న సోయివారికి లేకపోవడం సిగ్గుచేటన్నారు.

ఇర్కోడ్ ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

- ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



తెలంగాణ ఆదర్శ పాఠశాల ఇర్కోడ్‌లో 6 నుంచి 10వ తరగతులలో మిగిలి ఉన్న సీట్లకు శనివారం రోజున స్పాట్ అడ్మిషన్లను నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు తెలియజేశారు. ఆసక్తి అర్హత కలిగిన విద్యార్థులు నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని అదేవిధంగా వారి తర్వాత మిగతా విద్యార్థులకు సీట్లు కల్పిస్తామని తెలియజేశారు.పూర్తి వివరాలకు తెలంగాణ ఆదర్శ పాఠశాల ఇర్కోడ్ నందు సంప్రదించగలరని తెలిపారు. చివరి అవకాశంగా శనివారం రోజున స్పాట్ అడ్మిషన్లను నిర్వహించడం జరుగుతుందని తదుపరి అడ్మిషన్లని ముగిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

- ఆర్డీవోను కలిసిన గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని ఆర్డీవో బన్సీలాల్‌కు మున్సిపల్ చైర్మన్ నేతి చిన్నరాజమౌళి గుప్తా పాలకవర్గ సభ్యులతో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో బన్సీలాల్‌తో చర్చించి గత ప్రభుత్వ హయంలో గజ్వేల్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. ఇళ్లను కేటాయించడంలో జాప్యం జరుగుచున్నదన్నారు. తద్వారా లబ్ధిదారుల ఆర్థికంగా ఇబ్బంది పడుతూ, చాలా మంది కిరాయి ఇండ్లలో ఉన్నారన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకోని సమస్యను పరిష్కరించాలని కోరారు. పై విషయంలో ఆర్డీవో సానుకూలంగా స్పందించి త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారుల కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్ట య్య గుప్త, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, బబ్బూరి రజిత గౌడ్, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, రహీం, అల్వాల బాలేష్, బొగ్గుల చందు, మార్కంటి వరల క్ష్మి కనకయ్య, గంగిశెట్టి చందన రవీందర్, కో ఆప్షన్ సభ్యులు ఉమర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొండపాక



మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కొమ్ము బాలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొండపాక గ్రామ హనుమాన్ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.30 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుంది



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జప్తిలింగారెడ్డి పల్లి గ్రామనికి చెందిన కొదండ రేణుకకు రూ. 2.50 లక్ష ల ఎల్‌ఓసీని కాంగ్రెస్ నాయకులతో కలిసి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రెనుకకు అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కోదండ రేణుకా రోడ్డు ప్రమాదానికి గురి కాగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తరుపున దుబ్బాక నియెజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరు కు శ్రీనివాస్ రెడ్డి రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించారని అన్నారు. ఎల్‌ఓసీ మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖకు, దుబ్బాక నియెజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యే క కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మాజీ సర్పంచ్ సిలువేరీ రాంరెడ్డి, గడిల లక్ష్మారెడ్డి,ఎల్లం, నీల ఆంజ నేయులు, కాడారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ నరసింహారావు సేవలు మరువరానివి



నవతెలంగాణ -ములుగు

మాజీ ప్రప్రధాని పీవీ నరసింహారావు చేసిన సేవలు మరువరానివని సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు చింతకిందిరాజ్ కొనియాడారు. మండల కేంద్రమైన ములుగులో పీవీ నరసింహారావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకిందిరాజ్ మాట్లాడుతూ సరళీకృత ఆర్థిక విధానాలతో ఆధునిక భారతదేశానికి బాటలు విస్తరించిన అపర మేధావిగా, భారతీయ భవ్యకీర్తిని పెంచిన తెలంగాణ తేజోమూర్తిగా మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుది చరిత్రలో ప్రత్యేకమైన స్థానమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రంలో వివిధ శాఖల మంత్రిగా, ప్రధానమంత్రిగా పీవీ చేసిన సేవలు మరువరానివని పేర్కొన్నారు.103 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, తుర్పింటి రాజు, గోసుల విజయ్. ఎల్లం,నవీన్.అంజి తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న నామినేటెడ్ పదవులు పార్టీకి కష్టపడ్డ వారికి కేటాయించాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమా ర్కకు పీసీసీ అధికార ప్రతినిధు లు బండారు శ్రీకాంత్ రావు, నాయిని యాదగిరి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పీవీ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, ఎంపీ మల్లు రవిలను కలిసి గజ్వేల్ నామినేటెడ్ పదవుల విషయాన్ని వివరించారు. గజ్వేల్‌లో పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించడం లేదని ఉపముఖ్యమంత్రి వద్ద ఆవేదన చెందారు. పది సంవత్సరాల్లో పార్టీ కోసం కష్టపడ్డామని అలాంటి వారిని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గుర్తించడం లేదని వారు తెలిపారు. నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు నామినేటెడ్ పదవులపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ములుగు మండల పార్టీ అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర నాయకులు గోపాల్ రావు వివిధ మండలాల చెందిన కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు





నవ తెలంగాణ - కొండపాక

ఇష్టంతో పాటు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఫారుక్ హుస్సేన్ అన్నారు. కొండపాక శివారులోని ఆనంద నిలయంలో గల బాలసదన్ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధ బాలలకు విద్యను అందించడం గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులను సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలి

43వ వార్డు కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లమ్మ యాదవ్



నవ తెలంగాణ - సిద్దిపేట

వార్డు ప్రజలందరూ ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లల్ని పంపించి బలోపేతం చేయాలని 43వ వార్డు కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లమ్మ యాదవ్ అన్నారు. శుక్రవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలను, మధ్యాహ్న భోజనాన్ని, ఏకరూప దుస్తులను సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రాధానో ఉపాధ్యాయులు మనోహర్, స్కూల్ కమిటీ చైర్మన్ తస్లీమా, ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, మాధవి, సుజాత, యాస్మిన్, కైసర్ సుల్తానా, చంద్రకళ, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పొట్టేలు మృత్యువాత



నవతెలంగాణ -నంగునూరు

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై పొట్టేలు మృత్యువాతకు గురైన సంఘటన నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. బాధితుడి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వాసర యాదమల్లు రోజులాగే గొర్లను మేపుతుండగా నంగునూరు గ్రామ శివారులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు వేలాడుతుండ డంతో కానరాక మేస్తూ అక్కడికి వెళ్లిన పొట్టేలు విద్యుత్ గురై మృతి చెందిందని తెలిపారు. దీనిపై పశు వైద్యాధికారి పుట్ట మధుసూధన్ రెడ్డికి ఫిర్యాదు చేయగా అతను వెంటనే వచ్చి పొట్టే లును పోస్టుమార్టం నిర్వహించారు. దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం వచ్చేలా కృషి చేస్తానని తెలిపినట్లు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ వద్ద ప్రమాదంగా వేలాడుతున్న వైర్లను సవరించి మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన కోరారు.

అక్కన్నపేట తహశీల్దార్‌గా అనంతరెడ్డి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట నూతన తహసీల్దార్‌గా ఉట్కూరి అనంతరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన మద్దూరు నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. అక్కన్నపేటలో పనిచేసినటువంటి సంజీవ్ కుమార్ మద్దూరికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తాహసీల్దార్ అనంతరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎలాంటి భూ సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరిస్తానని తెలియజేశారు.

ఎర్రవల్లి పాఠశాల చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం



నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధతో చదివి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని క్రిషి పామ్స్ అధినేత చిట్నేని అమరసింహ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ప్రాథమికోన్నత ఎర్రవల్లి పాఠశాలలో చిన్నారి విద్యార్థులకు పలకలను అందజేసి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ ,పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బాలమణి కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంధ్యా రాణి, ఉపాధ్యాయులు శ్రీశైలం, కుమార్ ,అన్నపూర్ణ రేణుక కవిత, తదితరులున్నారు.

సమాజ మార్గదార్శనికులు ఉపాధ్యాయులు

- ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి
- పదవీ విరమణ సభలో ఎంఈఓ నర్సమ్మ.



నవతెలంగాణ- రాయపోల్

సమాజ మార్గదార్శనికులు ఉపాధ్యాయులేనని రాబోయే తరాలకు బంగారు భవిష్యత్‌ను అందించాలన్నా ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని, దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణం అవుతుందని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి బండి నర్సమ్మ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీవశాస్త్రం ఉపాధ్యాయులు పడాల కిషన్ పదవి విరమణ అభినందన సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిదని ప్రభుత్వ ఉద్యోగులలో అందరికంటే ఉపాధ్యాయ వృత్తికే ప్రత్యేక గౌరవం ఉంటుందన్నారు. సమాజాన్ని నిర్మించాలంటే ఉపాధ్యాయుల చేతనే అవుతుందన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో కత్తిపోటు తప్పిన కలంపోటు తప్పదన్నారు. గ్రామస్థాయి వార్డు సభ్యుల నుంచి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వరకు చిన్న క్లర్క్, అటెండర్ స్థాయి నుంచి అత్యున్నత పదవులు అయిన ఐఏఎస్, ఐపీఎస్ పదవుల వరకు ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల చేత విద్యనభ్యసించినవారేనన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ వినయం జీవితంలో ఉన్నతంగా బతికే స్థాయి విలువలు అన్నీ కూడా ఉపాధ్యాయుల నేర్పిస్తారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో పడాల కిషన్ ఎంతో అన్యోన్యతగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో స్నేహశీలిగా ఉంటూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారు. ఉద్యోగులకు బదిలీలు, పదవి విరమణలు తప్పనిసరిగా ఉంటాయని వారి శేషా జీవితాన్ని సమాజ నిర్మాణం కోసం సమయానికి వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు సావిత్రి, ఈశ్వర్‌లను ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ ముగ్గురు ఉపాధ్యాయులు రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించిన సేవలను ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. వారు ఎక్కడ పని చేసిన విద్యార్థులకు మంచి విద్యాబోధన అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి,రాయపోల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, బేగంపేట ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, వడ్డేపల్లి ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, రామారం ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి , అనాజీపూర్ ప్రధానోపాధ్యాయులు మేరీ నిర్మల కుమారి, కుకునూరు పల్లి ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ, ఎంపీటీసీ లక్ష్మి, ఉపాధ్యాయులు నరేందర్, భాస్కర్ రెడ్డి, నాగరాజు, విద్యాసాగర్, శివలింగం, కనకయ్య, శ్యాంసుందర్, నర్సింలు గౌడ్, అనీఫ్, సీఆర్పీలు స్వామి గౌడ్, యాదగిరి, కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పీవీ జయంతి వేడుకలు





నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని పీవీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. బహు భాషా కోవిధుడు పీవీ నరసింహారావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ముత్యాల సంజీవరెడ్డి, బానోత్ వీరన్న, సింగల్ విండో డైరెక్టర్ బండి కుమార్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొంద్రాల దాము, పట్టణ అధ్యక్షులు చింతల మల్లారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు చింతల బాలరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నకీర్తి మునిరాజ్, ఎస్సీ సెల్ బెజ్జంకి సారయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాళ్లపెల్లి సుజాత మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ అక్బర్, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ పీరెల్లా లింగమూర్తి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బానోత్ రమేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక త్రిమూర్తి,బైకని శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు పులికాసి రమేష్, హనుమాన్ల రాజిరెడ్డి, ఉలింగుల రాజు, కాంగ్రెస్ నాయకులు కాశబోయిన ఎల్లయ్య, దాసరి మధు, పొడిచెట్టి వెంకటయ్య, పొందూరి ఎల్లయ్య, తంగళ్లపల్లి పర్శయ్య, కొమురయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోతు రాజు, గుగులోత్ అర్జున్ నాయక్, అమరగొండ రాకేష్, జంగాపల్లి రాంబాబు, బండి రాకేష్, బండి అజయ్, దిలీప్, శేఖర్, సాగర్, తదితరు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ:మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పీవీ నరసింహారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విప్లవాత్మక సంస్కరణలు, సాహసోపేత నిర్ణయాలతో ఆయన ముందుకు వెళ్లారన్నారు. దేశ ఆర్థికస్థితికి తన ఆర్థిక సంస్కరణలతో జీవం పోసిన బహుభాష కోవిదుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజు శంకర్, శెట్టి సుధాకర్, వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్, చింతకింది శంకర్, సుధాకర్, అనిల్, రవీందర్, బుర్ర వెంకటస్వామి, రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా బెంచీలు,కుర్చీలు



నవతెలంగాణ-మర్కుక్

.ప్రభుత్వ ఫర్నిచర్ అంత పాడు పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్‌లో వృధాగా పడివున్న నూతన ఫర్నిచర్ మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా నూతనంగా వచ్చిన కుర్చీలు ,బెంచీలు,స్టూళ్ళు, బీరువాలు ఓ రూంలో మూలన నిరుపయోగంగా పడేసి వదిలేశారు.ఈ బెంచీలు వచ్చి సంవత్సరం దాటిన వాటిని ఉపయోగించకుండా ఉపాద్యాయులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థులు వాపోయారు. పాడైపోయిన పాత బెంచీలను స్థానం వీటిని ఉపయోగిస్తే ఉపయోగకరంగా ఉంటాయని విద్యార్థులు కోరితున్నారు. విషయాన్ని మండల విద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డిని నవతెలంగాణ విలేకరి వివరణ కోరగా త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యాకమీషనర్ ఉత్తర్వుల ప్రకారం 2024-25 విద్యాసంవత్సరానికి అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్(1), తెలుగు(1), మాథమెటిక్స్(1), హిస్టరీ(1), ఎకనామిక్స్ (1), కామర్స్ (2), కంప్యూటర్స్ (1) ఖాళీలు ఉన్నాయని, ఆసక్తి, అర్హతలు గల అభ్యర్థులు జులై 2వ తేదీన సాయంత్రం 5 గంటల లోపు కళాశాలలో దరఖాస్తులను ఇవ్వాలని కోరారు. పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీ ,ఎస్టీ వారికి పీజీలో కనీసం 50 శాతం మార్కులు, సంబంధిత సబ్జెక్టులో పీహెచ్‌డీ,నెట్ ,సెట్‌లకు కి వరుసగా ప్రాధాన్యత ఇవ్వబడు తుందనీ, బోధనాను భవం ఉన్న అభ్యర్థులకు వెయిటేజీ ఇవబడు తుందనీ (సర్వీస్ సర్టిఫికెట్ సమర్పించాలి), అభ్యర్థులను జులై 3వ తేదీన డెమో, మౌకిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు. అదనపు సమాచారం కోసం కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

సభ్యత్వం కొరకు ఆర్యవైశ్యుల నిరసన



నవ తెలంగాణ - సిద్దిపేట

స్థానిక సిద్దిపేటలోని కరీంనగర్ రోడ్డులో ఉన్న వైశ్య సంక్షేమ సమితిలో సభ్యత్వం కోసం సిద్దిపేటకు చెందిన ఆర్యవైశ్యులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్థలం ఇచ్చి, భవన నిర్మాణానికి డబ్బులు ఇచ్చింది కాగా, కొందరు వైశ్యులు ట్రస్ట్ ఏర్పాటు చేసి, సభ్యత్వం కోసం గాను రూ. 51వేలు వసూలు చేస్తున్నారు, కానీ అని కులాల సభ్యత్వం వేయి లోపే ఈరోజు ఆర్య వైశ్యుల రూ.1116 తో సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్‌తో, వీఎస్ఎస్ వద్ద నిరసన వ్యక్తం చేసి, వీఎస్ఎస్ శాశ్వత గౌరవ అధ్యక్షులు మురంశెట్టి రాములుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట వైశ్య నాయకులు తొడుపునూరి వెంకటేశం, కొమురవెల్లి వెంకటరమణ, మాచర్ల దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన భవనంలో వైశ్య కులంలో ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 1116 లుగా నిర్ణయించి, సిద్దిపేట పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క వైశ్య కుటుంబానికి ఓటుతో కూడిన, సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్యులు గౌరీశెట్టి దామోదర్, యాంసాని శ్రీనివాస్, మురంశెట్టి సంతోష్ కుమార్, కొత్తకొండ రాజు, అంబటిపల్లి శ్రీనివాస్, గరిపల్లి శ్రీనివాస్, మురికి వేణుగోపాల్, బచ్చు నాగేందర్, కాసనగుట్టు సంతోష్ కుమార్, కొండూరి మహేష్, కందుకూరి రమేష్, గందే సంతోష్, ఇరుకుల్ల రాజు, గందె ప్రసాద్, ఉప్పలంచ భూమ్ రాజు, లోకేష్, పెద్ది శ్రీనివాస్, నేతి నర్సింలు, పోకల సంతోష్ కుమార్, వైశ్య పెద్దలు పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- పీహెచ్‌సీ వైద్యాధికారి జగదేవ్‌పూర్



నవతెలంగాణ జగదేవపూర్

సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ఈరోజు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా పాటశాలలో, ఎస్సీ బాలికల హాస్టల్‌లో వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై,దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల అవగాహన కల్పించనైనది. దోమల నివారణకై డెమో ఫాస్,ఏసీఎం పొడి పిచికారి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడితూ మనము ప్రతిరోజు అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని మనం ఏ వస్తువును అయిన ముట్టుకొని వచ్చిన తర్వాత చేతులను శుభ్రంగా కడుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో. ఇంటి పరిసరాలను కూడా అదే విధంగా శుభ్రంగా ఉంచుకోవాలని మురుగునీటి గుంటలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని దోమల వల్ల మలేరియా డెంగ్యూ చికెన్ గునియా ఫైలేరియా మలేరియా అనేక రకమైన సీజనల్ వ్యాధులు ప్రాణహాని సంభవించునని తగిన జాగ్రత్తలు తీసుకొని దోమలను తరిమి కొట్టడానికి ఓడ మాస్ గుడ్ నైట్ దోమతెరలు వాడుకోవాలని ఇంటి సమీపంలో కొబ్బరిచిప్పలు, టైర్లు, ఎయిర్ కూలర్స్ లోని, నీళ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, జ్వరము, దద్దుర్లు, వాంతులు, విరేచనాలు, డీ హైడ్రేషన్ కాళ్ళు చేతులు లాగడం,మగతగా చెమటలు పట్టడం లాంటివి వస్తే వెంటనే గుర్తించి డాక్టర్లను సంప్రదించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ హెల్త్ అసిస్టెంట్ జితెందర్ రెడ్డి , రమేష్ ఫీల్డ్ వర్కర్ , కస్తూరిబా ప్రిన్సిపల్ ఉమా మహేశ్వరి , హాస్టల్ వార్డెన్ శ్యామల ,ఆశ వర్కర్లు నిర్మల,కవిత తదితరులు పాల్గొన్నారు.

పార్ట్ టైం టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో పార్ట్ టైం టీచర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాలల ప్రాంతీయ సమన్వయకర్త నిర్మల తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, భౌతిక, రసాయన, సాంఘిక, జంతు, వృక్ష, రసాయన, వ్యాపారశాస్త్రం, అర్థశాస్త్రం, పౌరశాస్త్రం, నర్స్, పీ.ఈ.టీ, లైబ్రేరియన్(ఇంగ్లీషు మీడియం వారికి ప్రాధాన్యత ఇవ్వబడును) బోధించేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు పీజీ, బీఈడీ, జీ.ఎన్.ఎం , బీపీఈడ్, బీఎల్ఐసీ అర్హతలు కలిగి ఉండాలన్నారు. జూలై 2వ తేదీ మిట్టపల్లి గురుకుల పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి పేర్లు నమోదు చేసుకోవాలని, ఉదయం 10 గంటల నుంచి నిర్వహించే డెమోకు హాజరు కావాలన్నారు. ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు.

పారిశుధ్యం అస్తవ్యస్థం

- జన వాసాల్లో మురికి నీరు నిల్వ
- దుర్గంధం వెదజల్లుతున్న పరిసర ప్రాంతాలు
- తాత్కాలిక చర్యలకు అధికారుల ప్రయత్నాలు
- శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి

పేరు కే మండల కేంద్రం పారిశుధ్యమంతా అస్తవ్యస్థం. మండల కేంద్రంలో బస్టాండ్ అవరణం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వైపు రోడ్డుకిరువైపుల మురికి కాల్వల నిర్మాణం చేపట్టారు.ముందు చూపులేకుండా నిర్మించిన మురికి కాల్వలు చెత్త చెదారం,మురుగు నీరుతో నిండిపోయి గ్రామస్తుల జనవాసాల మద్య నిల్వ ఉంటోంది.దీంతో దోమలకు నిలయంగా మారి పరిసర ప్రాంతాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి.ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి మురికి నీరు ఓ గ్రామస్తుడి ఇంట్లోకి చేరింది.మురికి కాల్వల నీరును తరలించడానికి అధికారులు చేపట్టిన తాత్కాలిక చర్యల వల్ల రైతుకు పంట నష్టం వాటిల్లే దుస్థితి నెలకొంది.ఇప్పటికైన అధికారులు వివక్ష చూపకుండా మురుగు కాల్వలను శుభ్రపరిచి నీరు తరలిపోవడానికి శాశ్వత పరిష్కార కోసం కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మట్టి పరిమాణం పెంచడం వల్లే సమస్య

మురుగు నీరు ప్రవహించే భూమిలో రైతు, వ్యవసాయ ఫాం పేరున వ్యాపారులు ఏర్పాటుచేసిన వెంచర్ భూమిలో మట్టితో ఎత్తు పరిమాణం పెంచడం వల్లే మురుగు నీరు సమస్య తలెత్తిందని గ్రామస్తులు చెబుతున్నారు.మట్టితో ఎత్తు పరిమాణం పెంచడం వల్ల మురుగు నీరు సమస్య తలెత్తుతుందని అధికారులు గ్రహించిన చూసి చూడనట్టు వ్యవహరించారని పలువురు గ్రామస్తులు బాహటంగానే చెబుతున్నారు. జనవాసాల్లో మురికి నీరు నిల్వకు అధికారులే ప్రధాన కారకులని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించి మురికి నీరు తరలించడానికి శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రాదేయపడిన పట్టించుకోలేదు



బోనగిరి నవీన్, బాధిత రైతు బెజ్జంకి,

మురుగు నీరు తరలించడానికి తాత్కాలికంగా చేపట్టిన చర్యల వల్ల సాగు చేస్తున్న పంటలకు నష్టం వాటిల్లుతుందని ఎంపీడీఓ, పంచా యతీ కార్యదర్శి దగ్గర ప్రాదేయపడిన పట్టించు కోలేదు.వ్యవసాయ సాగు భూమిలో నుండి మురుగు నీరు తరలించడానికి తాత్కాలికంగా అధికారులు కాల్వ తీశారు.కాల్వ వల్ల పత్తి పంట పూర్తిగా మునిగి పోయింది.అధికారులు వివక్ష చూపుతూ కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నా రు.ఇప్పటికైన అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి మురుగు నీరు తరలింపుకు శాశ్వత పరిష్కారం చూపాలి.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కో ఎడ్యుకేషన్ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను అతిథి అధ్యాపకులుగా బోధన చేసేందుకు ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు.శుక్రవారం కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో ఆంగ్లం, సంస్కృతం, తెలుగు, కంప్యూటర్ సైన్స్, గణితం, మైక్రో బయాలజీ సబ్జెక్టులలో ఒక్కొక్కటి చొప్పున మొత్తం 6 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకి సంబంధిత పీజీ కోర్సులలో 55 శాతం మార్కులు ఉండాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 50 శాతం మార్కులు సంబంధించిన సబ్జెక్టులో ఉంటే సరిపోతుందన్నారు. నెట్,స్లేట్, పిహెచ్‌డీ అర్హతలు కలిగిన అభ్యర్థులకి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు జులై 2వ తేదీ లోపు కళాశాల ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జులై 4వ తేదీన ఇంటర్వ్యూకు కళాశాలలో హాజరుకావాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన ఆత్మ కమిటీ డైరెక్టర్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

మాజీ సీఎం గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్లా వెంకటేశం మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం మార్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌తో మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పార్టీని వీడుతున్న పరిస్థితి పై సంభాషించారు. అనంతరం మాజీ సీఎం మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని ఎవరు అధైర్య పడొద్దు అన్నారు. రంగులు మార్చే ఊసరవెల్లి లాగా ఎంతోమంది వస్తారు పోతారు,కానీ ఉనికి చాటుకుని స్థిరంగా ఉన్నవాళ్లకి సముచిత స్థానం ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీకి మంచి రోజులు వస్తాయన్నారు.